విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 04 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు

సీపీఐ శ్రేణులు సిద్ధపడాలి

ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): దేశంలో నరేంద్ర మోదీ పరిపాలన హిందూ ముస్లిం మధ్య ఐక్యత దెబ్బతీసేందుకు కుటీల ప్రయత్నాలు చేస్తుందని దీన్ని తిప్పి కొట్టాలని, మహనీయుల త్యాగాలతో ఉద్యమ పోరాట చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీనే మతోన్మాద శక్తులకు ధీటుగా ఉద్యమించగలరని దేశాన్ని రక్షించుకోగలదని, దీనికి అణుగుణంగా కమ్యూనిస్టు శ్రేణులంతా సన్నద్ధం కావాలని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. విజయవాడలోని లెనిన్ విగ్రహం వద్ద సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ, వక్ఫ్ బోర్డ్ ఆస్తుల చట్టసవరణను వ్యతిరేకంగా, మైనార్టీలపై దాడులను నిరసిస్తూ వద్ద నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 500 జిల్లాలలో ప్రచార ఉద్యమం మార్చి 23 భగత్ నుండి ఏప్రిల్ 14 వరకు ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బ్రిటిష్ ప్రభుత్వం అతిక్రూరంగా భగత్ సింగ్ 23 సంవత్సరాల చిన్న వయసులో ఉరి తీసే సమయంలో, ఉద్యమం ఆగదని ఉవ్వెత్తున ఉద్యమిస్తామని బ్రిటిష్ వారిని హెచ్చరించారని, 1947 ఆగస్టు 15 దేశ ప్రజలు స్వాతంత్రాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. ముందుగా ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలీ సాంబశివరావు వేదిక పైకి ఆహ్వానితులను ఆహ్వానించారు. ముందుగా ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, కోశాధికారి ఆర్ పిచ్చయ్య,

మిగతా 2 లో ...

అభివృద్ధే లక్ష్యం

గోవిందు ఇంటికి శాశ్వత పట్టా ఇచ్చిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, మే నెల నుంచి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టిసారిస్తున్నా. పార్కులు, రోడ్లు, చెరువులు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఉండవల్లి రజకుల కాలనీలోని కొండవాలు ప్రాంతంలో రాజమండ్రి గోవిందు కుటుంబం పదిహేనేళ్లుగా ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తోంది. అది కొండ పోరంబోకు కావడంతో ఇప్పటివరకు ఆ ఇంటిపై వారికి ఎటువంటి అధికారిక హక్కులు లేవు. మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి నారా లోకేష్ గురువారం గోవిందు ఇంటికి వెళ్లి బట్టలు పెట్టి మరీ శాశ్వత ఇంటి పట్టాను అందజేశారు. దీంతో గోవిందు కుటుంబం

మిగతా 2 లో ...

సాంబయ్య మృతి తీరనిలోటు

నివాళులర్పించిన సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ముఠామేస్త్రిగా పనిచేస్తున్న హమాలి కలవకొలను సాంబయ్య(80) లేని లోటు హమాలీలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ అన్నారు. కలవకొలను సాంబయ్య గురువారం వేకువజామున అస్వస్థకు గురయ్యారు. వైద్యశాలకు తరలించే సమయంలో మృతి చెందారు. సాంబయ్యకు భార్య, ముగ్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ సాంబయ్య మృత దేహంపై ఏఐటీయూసీ జెండా కప్పి జోహార్లు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అంత్యక్రియలు జరిగాయి. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ

మిగతా 2 లో ...

పీఈటీని సస్పెండ్ చేయాలి

విద్యార్థుల అనుచితవ్యాఖ్యలపై ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: విద్యార్థులను అసభ్యకరమై పద జాలంతో దూషించిన తొండూరు మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వర్తిస్తున్న సుజాతను తక్షణమే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేసింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం గురుకుల పాఠశాలలో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీ మాధవయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో ...

వారసత్వ సంపద కలిగిన 'మచిలీపట్నం'

కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం నగరం వారసత్వ సంపద గల చారిత్రాత్మక నగరమని, బందరు కోటను పర్యాటక సర్క్యూట్‌లో చేర్చేందుకు పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని, కలెక్టర్ బందరుకోటను సందర్శించి చుట్టూ కలియతిరిగిన అనంతరం కలెక్టర్ డి.కె.బాలాజీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పురావస్తు శాఖల అధికారులతో కలిసి గురువారం ఉదయం నగరంలోని బందరు కోటను, డచ్‌ల శ్మశాన వాటికను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురావస్తు శాఖ విజయవాడ సహాయ సంచాలకులు స్వామినాయక్ మాట్లాడుతూ బందరుకోట 17వ శతాబ్ధంలోదని, డచ్‌లు ఈ కోటను వ్యాపార కేంద్రంగానూ, సైనికుల శిక్షణకు, ఆయుధగారంతో పాటు ఆసుపత్రిగా కలెక్టర్‌కు

మిగతా 2 లో ...

15 శాతం వృద్ధి లక్ష్యం

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: ఆర్థిక సంవత్సరంలో 15 శాతం వృద్ధి లక్ష్యంగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టనున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. ప్రధానంగా ఉద్యాన పంటలు, పశు పోషణ, పర్యాటక రంగాలలో అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంపై దృష్టి సారిస్తామన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి, ఉపాధి హామీ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ విలేకర్ల సమావేశం

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

హమాలీ సాంబయ్య మృతి తీరనిలోటు

గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు, పార్టీ నాయకులు రామినేని రామారావు, గుర్రంకొండ సత్యానందం, రేపూడి శ్రీనివాసరావు, ఎ.అరుణ్ కుమార్, తాడిపోయిన రవి, సీపీఎం నాయకులు చింతల భాస్కరరావు, టీడీపీ నాయకులు వైవీ హనుమంతరావు, మక్కెర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీఈటీ సుజాతను సస్పెండ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండెల నాసర్జి, ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్ మాట్లాడుతూ బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా తల్లిదండ్రులను కూడా అసభ్య పదజాలంతో దూషిస్తూ **కూటికి దిక్కు లేక వచ్చారు. మీకెందుకు చదువులు ఏదైనా పని చేసుకొని చావండి... మీ తల్లిదండ్రులు సాకలేక ఇక్కడ వదిలేశారు. మీరు తినడానికి తప్ప దేనికి పనికిరారు.. వెళ్లి బాత్రూములు కడిగే పని ఉంటే చేసుకోండి.. కూలి పనులకు వెళ్ళండి** అంటూ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి విద్యార్థులను కించపరిచే విధంగా పీఈటీ ప్రవర్తించారని అన్నారు. విద్యార్థుల ఆత్మ అభిమానం దెబ్బతినే విధంగా ప్రవర్తించడం.. బీసీ సంక్షేమశాఖ మంత్రిని కూడా లెక్కచేయకుండా అవహేళనగా మాట్లాడుతూ విద్యార్థులను కులం పేరుతో, ప్రాంతాల పేరుతో దూషించడమే కాక వారిని అనేక చిత్రవదలకు గురి చేస్తున్న పిఈటి సుజాతపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఈశ్వరయ్య, ముని రెడ్డి, సుధాకర్ , విజయ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం

ఆనందంతో పొంగిపోయింది. మరో 30 ఏళ్లు మంగళగిరికి మీరే ఎమ్మెల్యేగా ఉండాలయ్యా అని గోవిందు కుటుంబసభ్యులు లోకేష్‌కు దీవెనలు అందించింది. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో మంత్రి లోకేష్ గోవిందు ఇంటికి చేరుకున్నారు. గోవిందు కుటుంబం లోకేష్‌ను సాదరంగా తమ ఇంటిలోకి ఆహ్వానించింది. వారి కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు. తాము దుగ్గిరాల నుంచి ఇక్కడకు వచ్చి 2008లో ఇల్లు నిర్మించుకున్నామని గోవిందు, ఆయన భార్య సీతామహాలక్ష్మి తెలిపారు. ఇల్లు నిర్మించుకున్న తర్వాత పట్టా కోసం 15 ఏళ్లుగా తమ సంఘ పెద్దలతో పాటు తాము ఎన్నోసార్లు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, మీరు మాకు చేసిన సాయం జీవితంలో మరువలేమన్నారు. దీనికి మంత్రి లోకేష్ స్పందిస్తూ... నాపై ఎంతో నమ్మకంతో 91 వేల మెజార్టీతో నన్ను మీరు గెలిపించారు, ఇంత భారీ మెజార్టీ ఇస్తారని నేను కూడా ఊహించలేదు. మీ కల నెరవేర్చడం మంగళగిరి ఎమ్మెల్యేగా నా బాధ్యత. ఇప్పుడు మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నవాళ్లంతా నావాళ్లే. కూలీనాలి చేసి మీరు అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నారు. మీ పట్టాల కోసం నేను కేబినెట్ వరకు పోరాడి సాధించాను. దేవుడు కూడా సహకరించాడు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో నివసిస్తున్న పేదలకు మంగళగిరిలో మేం చేసిన మోడల్ ఉపయోగపడుతుంది. గోవిందు కుటుంబంతో మాట్లాడిన లోకేష్.. ఉదయం 10.59 గంటల ముహూర్తానికి బట్టలు పెట్టి పట్టాను గోవిందు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గోవిందు కుటుంబసభ్యులు ఆప్యాయతతో ఇచ్చిన పాయసాన్ని లోకేష్ స్వీకరించి, వారితో ఫొటోలు దిగారు.

15 శాతం వృద్ధి రేటు లక్ష్యం

నిర్వహించారు. జిల్లాలో ఉద్యాన రంగంలో పుష్కలమైన అవకాశాలున్నాయన్నారు. పండ్లు, కూరగాయలు, పూల తోటల విస్తీర్ణం పెరిగితే రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తీర్ణం 20,000 హెక్టార్లకు పెంచడం లక్ష్యంగా నిర్దేశించామన్నారుపశువుల పెంపకం, పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తిలో వృద్ధి సాధించేందుకు అవకాశాలు పరిశీలిస్తున్నామన్నారు. అన్ని అనుమతులు పొంది వివిధ కారణాల చేత నిలిచిపోయిన పరిశ్రమలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలతో పాటూ పారిశ్రామిక వృద్ధి సాధించగలమన్నారు. పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజక వర్గ కేంద్రంలో ఒక కొత్త హోటల్ ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. జిల్లాకు వచ్చే పర్యాటకులు రెండు, మూడు రోజు ఇక్కడే ఉండటానికి వసతుల కల్పన చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. కలెక్టర్ల సమావేశంలో జిల్లా అవసరాల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించడం జరిగిందని, జిల్లా సమస్యల పరిష్కారం, అభివృద్ధికి సహకారంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

బర్డ్ ఫ్లూ విషయంలో ఆందోళన వద్దు...

జిల్లాలో నమోదైన బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బర్డ్ ఫ్లూ కేసు నమోదైన ప్రాంతంలో అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి లేదని, ప్రజలు అప్రమత్తతలో భాగంగా పూర్తిగా ఉడికించిన చికెన్ తినడం వంటి వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు సీపీఐ శ్రేణులు సిద్ధపడాలి

రాష్ట్ర నాయకులు ఎస్ కె నజీర్, నగర ఇన్‌ఛార్జ్ లంకా దుర్గారావు, కార్యదర్శి డి సూరిబాబు, నాయకులు కేవీ భాస్కరరావులు విప్లవ అభ్యుదయ గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతీ, కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ తదితర నాయకులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

వారసత్వ సంపద కలిగిన మచిలీపట్నం

వివరించారు. అప్పట్లో ఇక్కడి నుండి ఎక్కువగా వస్త్రాలు, సుగంధ ద్రవ్యాల వ్యాపారం జరుగుతుండేదని, 1864లో తుఫాను వచ్చి అంతా దెబ్బతిందని, ఇక్కడ గోడలు సున్నం, జనుము, కోడిగుడ్లు, నల్లబెల్లం, కరక్కాయ వంటి వస్తువులతో కలిపి గోడలను పటిష్టం చేశారని అన్నారు. కేంద్ర పురావస్తు శాఖ కన్సల్టెంట్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మొదటి దశలో బందరుకోటలో పైకప్పు పునరుద్ధరణ, గన్ పౌడర్ మ్యాగజైన్ మరమ్మతులు చేపట్టాలని అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామని, అవి ఆమోదించారని నిధులు రావాల్సి ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ మాట్లాడుతూ ఇదివరకు బందరుకోటను సందర్శించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించినప్పటికీ ఏమాత్రం పనులు జరగడం లేదని, ఈ విషయం తీవ్రంగా పరిగణించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే ఢిల్లీలోని పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్‌తో కూడా నిధుల మంజూరు విషయమై మాట్లాడతానని, మచిలీపట్నం చాలా ప్రాశస్త్యం ఉన్న ప్రదేశమని, పర్యాటకులకు ఆశక్తి రేకెత్తించే ప్రదేశమన్నారు. రానున్న రోజుల్లో బందరుకోటను ఒక మ్యూజియంగా తీర్చిదిద్దాల్సి ఉందని, పర్యాటకులకను ఆకట్టుకునే విధంగా బందరుకోట చరిత్రను వివరించే సౌండ్ అండ్ లైట్ షోను కూడా ఏర్పాటు చేయాల్సి ఉందని, కోటలో ప్రతి చోట చరిత్రను వివరించే ఫలకాలను ఏర్పాటు చేయాలన్నారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్, బందరుకోట, శ్రీ పాండురంగస్వామి దేవాలయం కలుపుతూ ఒక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నగరంలోని డీమార్ట్ వద్ద గల డచ్ స్మశానవాటికను పరిశీలించారు. మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలని, పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసకురాగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ బాపిరాజుకు సూచించారు. మచిలీపట్నంలోని పిల్లలకు నగర చారిత్రాత్మక విశేషాలు సరిగా తెలియవని, వారికి అవగాహన కలిగించే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సూచించారు. అనంతరం కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బందరు నగరం చాలా చారిత్రాత్మక ప్రాముఖ్యత గల ప్రాంతమని, కేంద్ర, రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులను పిలిపించి నగరంలో బదరుకోట స్మశాన వాటిక తదితర ముఖ్యమైన చారిత్రాత్మక ప్రదేశాలను గుర్తించి వాటి పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ ఉప పర్యవేక్షులు ఎంఎస్. శివకుమార్, కన్సల్టెంట్ అసిస్టెంట్ నాగేంద్రకుమార్, రాష్ట్ర పురావస్తు శాఖ ఉపసంచాలకులు సురేష్, సహాయ సంచాలకులు స్వామి నాయక్, జిల్లా పర్యాటక అధికారి రామ్‌లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, తహసీల్దార్ మధుసూదన్, ఎస్సై ఏసుబాబు,స్థానిక ప్రముఖులు వైఎస్.సిలార్, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

విదేశీయులతో ఆసుపత్రి సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-మచిలీపట్నం : సి సేఫ్ ప్రాజెక్టు పై మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం లో లండన్ కు చెందిన విదేశీయులు ఆసుపత్రి సిబ్బంది కి సి సేఫ్ పై అవగాహన కల్పించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రిలో శస్త్రచికిత్స డెలివరిలు ఎక్కువగా ఉండటంతో వాటిని తగ్గించడానికి సి సేఫ్ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో తెనాలిలో ప్రారంభించగా మంచి ఫలితాలు రావడంతో రాష్ట్రమంతటా అమలు పరచాలన్న ఉద్దేశంతో మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిడెంట్ ఆశాలత మాట్లాడుతూ గర్భిణీ సమయంలో కొంతమంది మహిళలు జాతకాలు, ముహూర్తాలు అంటూ శస్త్రచికిత్స డెలివరీలకు పాల్పడుతున్నారని వాటిపై ప్రజల్లో ముఖ్యంగా మహిళలలో అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణీ మహిళల్లో పౌష్టికాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా చూసుకోవడం వల్ల ఆపరేషన్ డెలివరీ లను అరికట్టవచ్చు అన్నారు. గర్భిణీ స్త్రీలలో మానసిక రుగ్మతలను తగ్గించటం, శారీరక పరిపుష్టత ఎంతో ముఖ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు, మహిళలు, విద్యార్థులలో సి సేఫ్ పై పూర్తి అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సిసేఫ్ ప్రోగ్రామ్ అడిషనల్ డైరెక్టర్ అనిల్, అసిస్టెంట్ సూపరిడెంట్ మండపాక శ్రీనివాస్, విదేశీయులు ఏమిటా ఫెర్నాండేస్, సైన్ జెంకిన్ ప్రోగ్రాం మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్హామ్,ఇంద్రజీత్ కౌర్, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ %డ% డైరెక్టర్-మిడ్‌వైఫరీ ఫెర్నాండెజ్ ఫౌండేషన్, కావ్య కాంతం ప్రాజెక్ట్ అసిస్టెంట్ జి సి హెచ్ మచిలీపట్నం, సీపీఐ నగర సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్య గగన్ మహిళా సమైక్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు : ఎమ్మెల్యే రఘురామ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం బయోమెడ్ ఆక్వా కేర్ సంస్థ నూతనంగా నిర్మించిన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలి యూనిట్ ను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బయోమెడ్ ఆక్వా కేర్ నూతన మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ సంస్థ ప్రారంభోత్సవ వేడుకలో ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే డి.సుబ్బరాజు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు , బాపట్ల ఎమ్మెల్యే వి. నరేంద్రవర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నూతన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నందుకు సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ సంస్థలో తయారయ్యే ప్రొడక్ట్ ల గురించి వివరాలు తెలుసుకున్నారు. గన్నవరం నియోజకవర్గంలో పారిశ్రామిక వేత్తలకు ఇబ్బంది లు కలగకుండా చూసుకుంటామని హామీ ఇస్తూ వారు నియోజకవర్గ నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పిస్తే చాలని ఎమ్మెల్యే యార్లగడ్డ కోరారు. గత వైసిపి ప్రభుత్వ హయం లో అవలంభించిన పారిశ్రామిక విధ్వంసకర నిర్ణయాలను తాము ఎన్నటికీ అమలు చెయ్యమని, వీలైనన్ని పరిశ్రమలు ఏర్పాటుచేసి ఎక్కువ మంది యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆక్వారంగ రైతులు, డీలర్లు, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో బాలునికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట లో కోతుల బెడద తీవ్రరూపం దాల్చింది. ఇంటి వద్ద ఆడుకుంటున్న ఒక చిన్నారిపై కోతుల గుంపు దాడి చేసి, తీవ్రగాయాలపాలు చేశాయి. స్థానిక ప్రభుత్వాసుపత్రి రోడ్డులో ఉన్న నాగరాజు ఆరేళ్ల కుమారుడు షణ్ముఖ్ ఉన్నారు. ఇంటి పైకి వచ్చిన కోతుల గుంపు బాలుడిపై దాడి చేసింది. దాడిలో బాలుని చేతులు, పొట్ట, వీపుపై గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు హుటాహుటిన విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆక్రమణదారులపై చర్యలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిలో సర్వే నెంబర్ 38/1 లోని పసుమర్తి వారి ధర్మ చెరువు పోరంబోకు, 38/2 ఆర్అండ్బి రోడ్డు మార్జిన్లను ఆక్రమణదారులను పంచాయతీ అధికారులు తొలగించారు. ఫైనల్ ఆర్డర్ (నోటీసులు) గురువారం జారీ చేశారు. వీరికి నోటీసు జారీ చేసిన రోజు(ఏప్రిల్ 3వ తేదీ) నుంచి వారం రోజులు గడువుకేటాయించారు. వారం తర్వాత పంచాయతీరాజ్ చట్టం 1994 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 158 తారీకు 21 - 7-2011 ప్రకారం చర్యలు చేపడతామని నోటీసులో తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యదర్శి పుష్పనాదం జూనియర్ అసిస్టెంట్ అప్పికట్ల రామ్ ఫణీంద్రతో బార్లపూడి రోడ్డులోని కూచిపూడి రామాలయం దగ్గర నుంచి మొవ్వ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు గల48మంది ఆక్రమణదారులకు ఫైనల్ నోటీసు ఇచ్చారు. ఈ విషయంలో రెండవ విడత చర్యగా విద్యుత్ శాఖ అధికారుల సహకారాన్ని కూడా గ్రామపంచాయతీ కోరినట్టు తెలుస్తోంది.

రైల్వేస్టేషన్లో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేస్టేషన్లో తనిఖీలో ఒక వ్యక్తి నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జిఆర్పి సిఐ జే.వి.రమణ,ఆర్.పి.ఎఫ్ సీఐ ఫతే ఆలీ బేగ్ తెలిపారు. గురువారం రైల్వే ఎస్పి రాహుల్ దేవ్ సింగ్, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి తోకల ఆదేశాలు మేరకు రైల్వే డీఎస్పీ రత్నరాజు నేతృత్వం లో రైళ్ళ, రైల్వేస్టేషన్లలో జిఆర్పి, ఆర్.పి.ఎఫ్ సిబ్బంది సమన్వయంతో నిత్యం తనిఖీలు చేస్తుండగా 1వ నెంబర్ పాట్ఫామ్ వద్ద పాయాకా పురం సమీంలోని అంబాపురానికి చెందిన సందునల్లి రాంబాబు(25) అనుమానస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకుని బ్యాగ్లను తనిఖి చేయగా 2 ప్యాకెట్లగా 7 కేజీల గంజాయి లభించింది. విచారణ చేయగా గంజాం జిల్లాకు చెందిన చింతలగుంటకు చెందిన చందు అనే వ్యక్తి నుండి దానిని కోనుగోలు చేసి విజయవాడ పరిసర ప్రాంతాల్లో చిన్నచిన్న పోట్లాలుగా చేసి అధిక ధరకు విక్రయిస్తామన్నాడు. నిందుతు డిపై ఎన్డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైలు ఢీకొని ఒకరు మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి.పార్ధసారథి గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం వాంబేకాలని సమీపంలో విజయవాడ-ఏలూరు రైల్వేట్రాక్ వద్ద సుమారు 33 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తమకు సమాచారం అందిందన్నారు. మృతుడు ఎత్తు 5.7తో ఉన్నాడు. రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందినట్లు అనుమాని స్తున్నామన్నారు. వివరాలు తెలిస్తే రైల్వే పోలీస్ స్టేషన్లో గాని 8897156153, 9440627544లో సంప్రదించాలని కోరారు

మొవ్వలో నేడు బీసీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలపరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ప్రణాళిక 50 శాతం సబ్సిడీ అమలులో బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అర్జీదారులకు శుక్రవారం దరఖాస్తులు పరిశీలన చేస్తున్నట్టు ఎండిఓ జే విమాదేవి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి పది పంచాయతీలలోని అర్జీదారులు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి 11 పంచాయతీలో హాజరవ్వాలని ఆమె పేర్కొన్నారు.

పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి సారథి

విశాలాంధ్ర ఉయ్యూరు : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి గొలుసు పార్థసారథి గురువారం స్థానికంగా జరిగిన ఎంకే పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను, దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎంకే బాబు, మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, మాజీ చైర్మన్ జపాన పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

వ్యవసాయంలో డ్రోన్స్తో మెరుగైన ఫలితాలు : గిరీష్

విశాలాంధ్ర-పెనమలూరు : వ్యవసాయంలో డ్రోన్స్ తో మంచి ఫలితాలను పొందవచ్చని ఆరవ్ మానవ రహిత సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డ్రోన్స్ శిక్షకులు సదాశివన్ గిరీష్ అన్నారు. కానూరు సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో రెండు రోజుల డ్రోన్ ఫ్యూజన్ ఈవెంట్ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్స్ పి వెంకటేశ్వరరావు, ఎవి రత్నప్రసాద్ ట్రిపుల్ ఈ విభాగాధిపతి నరసింహారావు అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా బీఎస్పీ అధ్యక్షుడిగా గుంటూరు

విశాలాంధ్ర-ఘంటసాల: కృష్ణాజిల్లా బీఎస్పీ అధ్యక్షుడిగా అవనిగడ్డ నియోజకవర్గానికి గుంటూరు నాగేశ్వరరావుని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నియామకపత్రాన్ని విజయవాడలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు ఇచ్చారు.

కళాయిగుంటలో చలివేంద్రం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కాజ శివారు కలయిగుంటలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చలివేంద్రాన్ని ప్రారంభించారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

విశాలాంధ్ర-కూచిపూడి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న జనరల్, వృత్తి విద్యా కోర్సు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్. గురువారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రధానాచార్యులు డిసుధాకర్ అధ్యాపకులు ఆర్ విజయబేరి, గోపి, మాధవి లత,సూర్యకుమారి, తదితరులు ఉన్నారు.

చల్లపల్లిని సందర్శించిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ బృందం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి గ్రామాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ బృందం గురువారం పరిశీలించింది. కలెక్టర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, ఎండీల ఆదేశాల మేరకు పదేళ్లుగా జరుగుతున్న స్వచ్ఛ ఉద్యమం గురించి తెలుసుకుని స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తిని రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు తెలియచేసే లక్ష్యంతో కార్పొరేషన్ ఫైనాన్స్ మేనేజర్ పి. విజయశేఖర్ నేతృత్వంలోని బృందం చల్లపల్లిలో పర్యటించారు. స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, డిప్యూటీ సీఈవో సివి. ఆనందరావు, ఎంపీడీవో ఎవి.రమణ, ఆర్ డబ్ల్యుఎస్ డీఈ పి.సత్యనారాయణ, ఏఈ బి.జగత్, స్వచ్ఛాంధ్ర బృంద సభ్యులు ఎస్ఎండి. జానీ (ప్రాజెక్టు మేనేజర్), జిల్లా కోఆర్డినేటర్లు టి.విజయ్, బి.సాయికృష్ణ, చల్లపల్లి శానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. స్ఫూర్తివంతంగా సాగుతున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాన్ని కేర్ స్టడీగా తీసుకుని రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోనూ అమలుచేయాలన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, ఎండిలు చల్లపల్లిని సందర్శించాలని ఆదేశించినట్లు విజయశేఖర్ తెలిపారు.

పెనుగోలనులో చత్రపతి శివాజీ వర్ధంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను ప్రాథమిక పాఠశాలలో గురువారం శిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల లువేసి ఘనంగా నివాళులర్పించారు. ధైర్యానికి, దేశభక్తికి,దైవ భక్తికి, ధీరత్వానికి శివాజీ మారు పేరు అని , విద్యార్థులు శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవి. నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పుల్లారావు, సాయిబాబా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేదంపై విజయవాడ కార్పొరేషన్ విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. అందులో భాగంగా స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నగరంలోని పాఠశాలలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు విస్తృతంగా తెలియపర్చేందుకు ఇదివరకే నగరంలోని పాఠశాలలన్నిటిలోనూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాన్ అనే అంశంపై వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారని, అందులో ఉత్తమ పోటీదారులకు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ హితమైన వస్తువులు ఏమేమున్నాయి, వాటిని ఎలా వాడొచ్చు, ఎందుకు వాడాలి వంటి విషయాలు చిన్నతనంలోనే వారికి తెలుస్తుందనే ఉద్దేశంతో ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

PPBEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: AT GUNTUR
(Application For Reference of a Dispute to Arbitation)
Dispute No.05/2023
Between:
M/s. AUDIRAM CHIT FUNDS PVT. LTD., Guntur, rep. by its Legal Officer
- Disputant
Mannam Srinivasa Rao & others
- Opponents
Opponent No.4: Mannam Margarate, W/o. Mannam Srinivasa Rao (Late), Aged 59 Years, residing at D.No.1-53, Near SBI Bank, Ajith Singh Nagar,Vijayawada-520015.
Opponent No.5: Mannam Vineeth, S/o. Mannam Srinivasa Rao (Late), Aged 27 Years,residing at D.No.1-53, Near SBI Bank,Ajith Singh Nagar, Vijayawada-520015.
Please take notice that the above dispute is filed against **Opponent No.4 and Opponent .5** of you and others for recovery of rates **Rs.2,17,727/- (Rs. Two Lakhs Seventeen Thouand Seven Hundred Twenty Seven Rupees Only)** and the same is posted on **22- 04-2025** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **2.30 P.M.** Either in person or through an Advocate. If you fail on that day the matter will be herard and dicided exparty basis on the material available.
(B the order of the Deputy Registrar of Chits)
Audiram Chit Funds Pvt. Ltd., #31-11-982, 2nd Floor, 11/2 Arundelpet, GUNTUR - 522 002. Cell: 799 799 2210

CHANGE OF NAME
I, JANJANAM PRASANNA KUMAR, (Old Name) S/o DURGA PRASAD, C/o Durga Prasad Janjanam, A.Block, Flat No.106, Sri Chakra Residency, Navodaya Colony, Tadepalli, Guntur District 522 501. A.P. I have changed my name as **JANJANAM PRASANNA KOTESWARA RAO (New Name) S/o DURGA PRASAD** Hereafter, my Name is know as **JANJANAM PRASANNA KOTESWARA RAO (New Name) S/o DURGA PRASAD** for all purposes.

In The Court of The Honr'ble XII Addl District Judge Vijayawada
A.S.No. 80/2023
Between :
Meesala Naga Malleswara Rao & Others .... Appellants
AND
Chokkara Anjamma & Others .... Respondents
To :
R.6) Pilla Sri Devi, W/o Ramesh Kumar R/o D.No. 7-2-19, Pilla Parasuramaiah Street, Kothapet, Vijayawada-1
R.9) Pabbisetty Venkata Soma Ratna Kumari, W/o Prabhakara Rao R/o D.No. 42-4-107, R.K.Puram, Vijayawada-3
R.10) Pabbisetty Sai Naga Divya, D/o Prabhakara Rao R/o D.No. 42-4-107, R.K.Puram, Vijayawada-3
పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్సు నెంబరు **6, 9, 10** అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. **17-04-2025**వ తేదీనకు వాయిదా అయి ఉన్నది. కావున ది.**17-04-2025**వ తేదీన ఉదయం గం. **10.30** ని॥లకు పై తెలిపిన కోర్టు నందు మీరు ప్రత్యేక్షంగా కానీ లేదా మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో పై నెంబరు అప్పీలులో మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరు.
వాయిదా తేది : **17-04-2025**
Marupeddi Raj Kumar. V.N.M, Advocate D.No. 54-18-55, Plot No. 4, Maddipati Royal, 3rd Floor, LIC Colony, Vijayawada- 520 008. A.P. Cell : 9848421199

నిష్పక్షపాతంగా పని చేయాలి : ఎంపీపీ లక్ష్మి

విశాలాంధ్ర-వీరులపాడు : వేసవికాలంలో ప్రజలకు త్రాగునీరు, వాడుక నీరు కు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. వీరులపాడు మండల కేంద్రం జుజ్జూరు లో గల కేంద్రం జల్లి ఏసోబు కళ్యాణ మండపంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఆమెమాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు సమాచారం అందించాలని దానికి విరుద్ధంగా ఏ అధికారి వ్యవహరించిన వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్న వారికి హౌసింగ్ శాఖ అధికారులు బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్య వ్యవస్థలో తీసుకువచ్చిన జీవో ఆధారంగా మండల పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ని తరగతులు తీసివేస్తే ఆయా గ్రామ పరిధిలోని పాఠశాలలోని విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని తక్షణమే ప్రభుత్వం ఈ జీవోపై పునరాలోచించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. జయంతి గ్రామ ఎంపీటీసీ సభ్యులు ఇప్పల సత్యనారాయణరెడ్డి గ్రామంలోని పాత పంచాయతీ కార్యాలయం వద్ద శిథిలావస్థలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఈ విషయంపై ఆయా శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా అర్జీలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవో అరుంధతి దేవి మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో తప్పనిసరిగా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు సమాచారాన్ని తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్ నాగుల్ మీర, గ్రామ సర్పంచులు , చలమల దుర్గారావు, బొమ్మిశెట్టి దుర్గాదేవి, మారపాక మహాలక్ష్మి, రమావత్ కోటి,ఎంపీటీసీ సభ్యులు , ఇప్పల సత్యనారాయణ రెడ్డి,శీలం రమణారెడ్డి, యాదాల సుజాత, బండి మహాలక్ష్మి వేమిరెడ్డి కోటేశ్వరి, విద్యాశాఖ అధికారి పాలు కెనడి , డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు ఏపీవో జనార్ధన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో, ప్రజా ప్రతినిధులతో, సర్వసభ్య సమావేశం ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో టీ. సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారిపై ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ కార్యదర్శులు తాగునీటి సమస్యలుంటే తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వై రంగారావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొవ్వ ఎస్‌టిఓగా బాధ్యతలు చేపట్టిన రవి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ సబ్ ట్రెజరీఅధికారి (ఎస్‌టిఓ) (రెగ్యులర్)గా ఎం రవి బాధ్యతలు చేపట్టారు. గురువారం ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం మొవ్వ యూనిట్ నాయకులు అభినందించారు. సంవత్సరకాలంకుపైగా ఇన్చార్జి పరిపాలనలోనే ఉన్న ఈ కార్యాలయానికి రెగ్యులర్ అధికారిగా గన్నవరం కార్యాలయం నుంచి సీనియర్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంరవి పదోన్నతిపై బుధవారం బాధ్యతలు చేపట్టారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు వివి కృష్ణారావు, పి.సీతారామాచార్యులు, కోసూరు ఆదినారాయణరావు, వై దుర్గారావు ఎం. అంజయ్య, మండవ లక్ష్మీ నీలవేణి, ఎం.వి.కృష్ణారావు, విజయకుమార్‌లు అభినందించారు.

లబ్ధిదారుల ఎంపిక తొలిదశ సాగుతోంది

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలో కార్పొరేషన్ల ద్వారా రుణార్హతకు సంబంధించిన లబ్ధిదారుల జాబితా గురువారం ముగిసింది. 2వ రోజు కార్యక్రమం ఆరంభం సందర్భంగా ఎంపీడీవో చిన్నరాట్నాలు మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపిక తొలిదశ సాగుతోందని పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీసీ, ఈబీసీ, కమ్మ, కాపు, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ కార్పొరేషన్ల లబ్ధిదారులను ఎంపిక చేసి, జాబితాలను బ్యాంకులకు పంపుతామని పేర్కొన్నారు.

పెట్రోలుబంకు పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేటలో కొనసాగుతున్న ఒక ఇండేన్ ఆయిల్ సంస్థ పెట్రోలుబంకును గురువారం తిరువూరు ఆర్డీవో కె.మాధురి ఆకస్మికంగా పరిశీలన చేశారు. స్థానిక సత్తుపల్లి రోడ్డులోని పెట్రోలు బంకులో యంత్రాల పనితీరు, కొలతలు, ఇథనాల్ సక్రమంగా కలుపుతున్నారా లేదా అనే అంశాలు, మౌలిక సదుపాయాల కల్పనపై ఆమె నిర్వాహకులును విచారించారు. ఆర్డీవో మాధురితోపాటు విస్సన్నపేట తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహశీల్దారు శివనాగరాజు, ఆర్ఐ సుజాత తదితరులు ఉన్నారు.

పంట వ్యర్థాలను తగలపెట్టితే భూసారానికి ముప్పు

విశాలాంధ్ర-పమిడిముక్కల: రైతులు పంట వ్యర్థాలను తగలపెట్టితే పర్యావరణానికి, భూసారానికి ముప్పు నుంచి వ్యవసాయ సంచాలకులు (గన్నవరం) ఎం.సునీల్ అన్నారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో పంట పొలాల్లో వ్యర్థాలు కాల్చడంపై అవగాహన కల్పించారు. పొలాల్లో పంట కోసిన తరువాత వారి దుబ్బులు అపరాలు పొట్టు ని తగులపెట్టటం వలన పర్యావరణ కాలుష్యం, భూ సారం తగ్గి పంట దిగుబడి రాదని వ్యర్థాలనుపొలాల్లోనే జిమ్మాలని సూచించారు.భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోయి భూమిలో పోషకాలు సూక్ష్మ జీవులు నశిస్తాయని తెలిపారు.పంట తీసిన వాటిని కలియ దున్నాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ.గణేష్ రెడ్డి వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

లౌకిక రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

లా కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ బాబు

విశాలాంధ్ర-విజయవాడ: భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల్ని , లక్ష్యాలు కాపాడుకోవలసిన బాధ్యత నేటి తరం విద్యార్థి యువకుల పై ఉందని లా కళాశాల ప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్ బాబు అన్నారు. మత సామరస్యం కోరుతూ ఈ నెల 13 న నగరంలో జరుగనున్న శంఖారావం సదస్సును విజయవంతం చేయాలని కోరారు. గురువారం యువజన, విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. వై రాము, జి నాసర్, లంక గోవింద రాజులు శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదారాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయం ప్రాంగణంలో ఆక్రమణలు , విద్యార్థుల సమ్మె హక్కుల్ని కాలరాస్తు లాఠీ చార్జి చేయడం అన్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆయా సంఘాల నాయకులు ఎన్ సూర్యారావు , ఎమ్. సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శారీరక మార్పులను అర్థం చేసుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు: గానుగపాడులోని జెడ్పీ పాఠశాలలో గురువారం బేటీ బచావో కార్యక్రమం జరిగింది. బాలికలు ప్రాథమిక స్థాయిలోనే చదువు మానవేయకుండా, ఉన్నత విద్యను అభ్యసించాలని వయసుతో పాటు హార్మోన్ల ప్రభావంతో శరీరంలో మార్పులు రావడం సహజమని, ఈ మార్పులను అర్థం చేసుకొని, విద్యను కొనసాగించాలని డాక్టర్ సింధు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్. ఎం ఎస్. వి. బి. రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది రాం ప్రదీప్, రామారావు, సుదర్శన్, సాంబశివరావు, రాము, తిరుమలయ్య పాల్గొన్నారు.

కొల్లి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొల్లి రామ కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మృతుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కొల్లి రమణ బాబు, ప్రస్తుత నీటి సంఘం అధ్యక్షుడు చలసాని నవీన్ చౌదరి, నాయకులు కలపాల కిషోర్, దానబోయిన వెంకటనారాయణ, రాచూరి ప్రభుదాస్, జుజ్జువరపు భాను ప్రసాద్ (బాజీ),గోగం రామారావు యాదవ్, గోవాడ రాంబాబు, సంపంగి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు బీసీలకు అందేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి బీ.సీ కి రుణం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీకి, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం గురువారం వినతిపత్రం సమర్పించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కృష్ణా జిల్లా వ్యాప్తంగా దాదాపు 8 వేల మంది సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే కేవలం 1100 మంది బీ.సీలకు మాత్రమే రుణాలు అందించే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. దీనిని సవరించి దరఖాస్తు చేసుకున్న ప్రతి బీ.సీ కి రుణం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినట్లుగా తెలిపారు. చాలామందికి సివిల్ పై అవగాహన లేకపోవడంతో దరఖాస్తుదారుల సివిల్‌ను పరిగణలోకి తీసుకోకుండా రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే మచిలీపట్నంలో దుకాణాలు కోల్పోయిన బి.సి. చిరు వ్యాపారులకు చేయూతను అందించే దిశగా వారికి రుణాలను అందజేయాలని జిల్లా బి.సి సంక్షేమ సంఘం తరఫున కలెక్టర్ బాలాజీకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జోగి శివ, బెల్లంకొండ రవి, ధనికొండ చిన్ని, ఎం. ఎ. అన్సారి, భోగి రెడ్డి సుభాని, పెద్ది బోయిన సాంబ, ఎం. గోపి, చేబోయిన కోటేశ్వరరావు, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

హలో చైర్మన్ కు స్పందన

విశాలాంధ్ర-నందిగామ: పట్టణ పరిధిలో మీ సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామంటూ హలో చైర్మన్‌తో ప్రజలకు అందుబాటులో ఉంటానని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హలో చైర్మన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆమె తెలిపారు. హలో చైర్మన్ కార్యక్రమానికి పట్టణంలో నుండి స్పందన బాగా వస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వైద్యశాలలో వీధిలైట్లు వెలగటం లేదంటూ ఎక్కువ ఫిర్యాదులు రావడం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు అభ్యర్థన మేరకు వెంటనే మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించగా గురువారం డివిఆర్ హాస్పిటల్‌లో వీధిలైట్లను ఆమె అందించారు. 92814 23339తో మీ సమస్యలను తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండవ శ్రీనివాసరావు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

క్రైస్తవులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కేసులో నిజనిర్ధారణ జరపాలంటూ, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కోరుతూ మొవ్వ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం శాంతి ర్యాలీ నిర్వహించారు. మండలంలోని 21 గ్రామాల వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాదర్ పులపాకజాకబ్ (ఆర్‌సిఎం చర్చ్ మొవ్వ), బిషప్ అప్పికట్ల ఇమ్మానియేల్ (పెదపూడి బేతేల్ చర్చ్), పాస్టర్ డాక్టర్ వేమూరి పరిశుద్ధ రాజు (ఏసేజావాబు మొవ్వ), పాస్టర్.పోలి మెట్ల విజయ(బేతేలుచర్చ్ మొవ్వ), పాస్టర్ ప్రసన్నకుమార్ (ఎఫ్జిసిసి కొడాలి) పాస్టర్ అశోక్ కుమార్ (బేతేల్చర్చి పెదసనగల్లు) మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్.పిట్టు శ్రీనివాసరావు, డైరెక్టర్.పాగోలు రమేష్ బాబు, అధ్యక్షుడు తాళ్లూరి మోహన్ కుమార్, అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

రెండవరోజు కొనసాగిన జెఈఈ పరీక్షలు

విశాలాంధ్ర-పెడన: మండలంలోని నందమూరు శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో జెఈఈ మెయిన్స్ పరీక్షలు రెండవరోజు ప్రశాంతంగా కొనసాగాయి. రెండు విభాగాలుగా జరిగిన ఈ పరీక్షలకు 117 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 108 మంది మాత్రమే హాజరయ్యారు. మిగిలిన తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేసినట్లు, నిబంధనలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

పెన్షన్ చట్టానికి సవరణలు విరమించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర పెన్షన్ రోల్స్‌కి చేయదలచిన సవరణలు విరమించుకోవాలని ఏఐఎస్‌పీఎఫ్ వ్యవస్థాపక సెక్రటరీ జనరల్ జి.పూర్ణ చంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్‌పీఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర సవరణలపై జరిగిన అవగాహన సదస్సు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెన్షన్ హాలు ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ కేంద్ర సవరణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుదిబండగా మారుతుందన్నారు. పెన్షనర్లకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని, గతంలో సుప్రీంకోర్టు డీఎస్ నకారా కేసులో ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈ సవరణ ఉందని, ఇలాంటి చట్టం తేవటం కేంద్రానికి తగదని ఆయన హెచ్చరించారు. తొలుత జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌పీఎఫ్ కార్యదర్శి పి.నాగరాజు, జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘ నాయకులు ఎంఎస్ మూర్తి, జిల్లా పెన్షనర్స్ నాయకులు సాయిబాబు, సుబ్బారావు, నాగేశ్వరరావు, వీబీ ప్రసాదలింగం, టి.శ్రీనివాసరావు, జె.పార్థసారథి, రామకృష్ణ, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి లూర్దురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువ పూడిక పనులు పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : 21,26,27,28 వార్డులలో గల పిన పాడు పంటకాలువ పూడికలు తీయించు పనులను గురువారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. పూడికలు తీయు కార్మికులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ కె.సాంబశివరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని నిడుబ్రోలు రైల్వేస్టేషన్ సమీపాన బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తిని రైలు ఢీకొనగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం ఛిదరవందరగా పడి ఉండటం గమనించిన స్థానికులు గురువారం బాపట్ల రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ దేవమ్మ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేశారు.

తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర-కాకుమాను : మండల పరిధిలోని కొండపాటూరు గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి వార్షిక తిరునాళ్ల ఈ నెల 22, 23వ తేదీలలో నిర్వహిస్తున్న మీదట ఏర్పాట్లపై స్థానిక తహశీల్దార్ బి.వెంకటస్వామి అధ్యక్షతన గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్, త్రాగునీరు, రోడ్ల నిర్వహణ, రవాణా సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ తదితర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. డీఎల్‌పీఓ స్వరూపరాణి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ అనిల్, ఈఓ సురేష్ బాబు, సి.ఐగన్న వరపు శ్రీనివాసరావు, ఎస్సై పృథ్వీఏకనాథ్, సర్పంచ్ ఎర్రాకుల సుజాత, అధికారులు పాల్గొన్నారు.

పల్లాలమ్మ చెరువు నీటి తరలింపుపై అధికారులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-పెదకాకాని : పల్లాలమ్మ చెరువులో నీటిని అక్రమంగా బయటకు తరలించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌ను, మండల ప్రజాపరిషత్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో, పెదకాకాని పంచాయతీ కార్యదర్శికి నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. గ్రామ కార్యదర్శికి ఈ విషయం గురించి తెలియపరచగా, పంచాయితీ నుంచి నీటిని తరలించడానికి ఎటువంటి అనుమతి లేదని, దానిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ పెదకాకాని పల్లాలమ్మ చెరువులోని నీళ్లను పెద్ద పెద్ద మోటార్ల ద్వారా బయటకు పంపటను నిలుపుదల చేయుట గురించి అధికారులను వివరణ కోరగా, మా కార్యాలయాల నుంచి చెరువులోని నీరు బయటకు పంపడానికి అనుమతి ఎవరికి ఇవ్వలేదని, ఈ సమస్యపై పై అధికారులతో చర్చించి చెరువులోని నీళ్లను బయటకు పంపకుండా నిలువరిస్తామని హామీ ఇచ్చారన్నారు. పల్లాలమ్మ చెరువులోని నీళ్లను చేపల పాటదారుని వివరణ కోరగా, మేము అధికారులు వద్ద అనుమతి తీసుకుని నీటిని బయటకి పంపించడంతోపాటు, చెరువును శుభ్రం చేస్తున్నామని బుకాయిస్తున్నారని తెలియజేశారు. వేసవిలో చెరువులో నీరు లేకపోతే గ్రామంలోని భూగర్భ జలాలు ఇంకిపోవుట వలన బావులు, బోరులలో గ్రామ అవసరాలకు నీరు చాలక, గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనవలసి రావడంతో పాటు, పశువులకు, పక్షులకు దాహార్తి తీర్చుకునే అవకాశం ఉండదన్నారు. గతంలో ఒక సారి చెరువులో నీళ్లు లేకపోవుట వలన ప్రజలందరూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకోగా, వారు సంబంధిత అధికారులతో మాట్లాడి గుంటూరు ఛానల్ కాలువ నుంచి కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి చెరువులో నీరు నింపారన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని, చెరువులోని నీటిని వృధాగా బయటకు పంపించకుండా అడ్డుకొని, నీటి ఎద్దడి నివారణ చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాసరావు, రెంటాల మోజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటిజం బాధితులకు శిక్షణా తరగతులు: డాక్టర్ రఘునందన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక చంద్రమౌళి నగర్ మూడవ లైను, రెండవ అడ్డరోడ్డులో ఉన్న త్రైవింగ్ మైండ్స్ బ్లూమింగ్ ఒకేషనల్ సెంటర్ నందు అతి త్వరలో ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు తమ స్వతంత్ర జీవనాన్ని మెరుగుపరచుకునే విధంగా శిక్షణా తరగతులకు రూపకల్పన చేస్తున్నట్లు పాజిటివ్ రీహేబిలిటేషన్ సెంటర్స్ ఛైర్మన్ డాక్టర్ సాలగ్రామ రఘు నందన్ తెలిపారు. ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రైవింగ్ మైండ్స్ బ్లూమింగ్ ఒకేషనల్ సెంటర్ నందు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డీ)పై అవగాహన పెంపొందించటానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ ఆటిజం ఉన్న పిల్లలకు..ఇతర ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తులకు వృత్తిపరమైన శిక్షణ..అలాగే కంప్యూటర్స్ కోర్సులు, చేతివృత్తులు, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందించే కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యం.. ఆటిజం ఉన్న పిల్లలకు ఆత్మ విశ్వాసాన్ని పెంపొం దించడానికి ప్రత్యేక వృత్తిపరమైన శిక్షణా తరగతులు ఇవ్వనున్నట్లు డాక్టర్ రఘునందన్ తెలిపారు. ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు సముచితమైన శిక్షణ ఇవ్వటం వలన తిరిగి వారు సమాజంలో గౌరవ ప్రధమైన స్థానం పొందగలరన్నారు. ఆటిజంకు గురైన వ్యక్తులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా వారు ఉద్యోగ అవకాశాలు పొందగలరని, వారికి తగిన అవగాహన, శిక్షణ అందించడమే మనందరి సామాజిక బాధ్యత అని వెల్లడించారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏఐ, నెట్‌వర్క్ బయోలజీ ప్రెసిషన్ థెరపీలు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఎన్ఐటీ వరంగల్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆసిం బికాస్ దాస్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మేటిక్స్, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ విభాగంలోని సీఎస్‌ఈ, ఏసీఎస్‌ఈల సంయుక్త ఆధ్వర్యంలో 'రీసెంట్ కంప్యూటింగ్ ట్రెండ్స్ ఫర్ బయోఇన్ఫర్మేటిక్స్ అండ్ బయోటెక్నాలజీ' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న నేషనల్ కాన్ఫరెన్స్ కమ్ వర్క్‌షాప్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఆసిం బికాస్ దాస్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా పెద్ద సవాలుగా మిగిలిపోయిన ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్య అని, ఈ రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), నెట్‌వర్క్ బయోలజీ వంటి ఆధునిక సాంకేతికతలు క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పుదుచ్చేరిలోని ఐసీఎంఆర్ వెక్టర్ కంట్రోల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్ట్ డాక్టర్ నంద కుమార్ యెల్లపు మాట్లాడుతూ కంప్యూటేషనల్ వైద్య విజ్ఞానం సమ్మిళితంగా, వ్యక్తిగత వైద్య శాస్త్రాన్ని మరింత అభివృద్ధి చేస్తూ, ప్రతి రోగికి అనుకూలమైన చికిత్సను అందించే దిశగా నడుస్తోందన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో ఏఐ, రోబోటిక్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూనికేతన్ హైస్కూల్‌లో రోబో వింగ్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి పర్యవేక్షణలో గురువారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్ ఎక్స్‌పో జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యూమనైడ్ రోబోట్ గులాబీలు అందించి అతిథులకు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంకా ఎడ్జ్ డిటెక్టర్ రోబోట్, వయస్సును కనుగొనే ఏఐ ప్రోగ్రామింగ్, చాట్ జిపిటి ప్రోగ్రామింగ్, హోమ్ ఆటోమేషన్, డ్రోన్ పనిచేసే తీరు ఇత్యాది అనేక అంశాలను బాలబాలికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెనాలి ఎంఈవో-2 వి.జయంత్‌బాబు మాట్లాడుతూ మూస విద్యావిధానానికి భిన్నంగా ఇటువంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న నెహ్రూనికేతన్ కృషి అభినందనీయమన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యను అందించడంలో నెహ్రూనికేతన్ ప్రథమ వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు వి. నాగ వెంకట సాయిరాం, సాజిద్ షేక్, బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకొని నివాసం ఉంటున్న వారికి ఎన్డీయే అధికారంలోకి వచ్చాక ఇళ్లపట్టాలు, నూతన వస్త్రాలు అందజేసి గౌరవిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్.. మాట నిలబెట్టుకున్నారని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వారి కార్యాలయంలో మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ఈ నెల 4 నుంచి 12వ తేదీ వరకు 'మన ఇల్లు.. మన లోకేశ్' పేరుతో పేదలకు పట్టాలు అందజేయనున్నారని తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న వారికి గతంలో ఎంతోమంది నాయకులు ఇళ్ల పట్టాలిప్పిస్తామని హామీ ఇచ్చారే, కానీ అమలు చేయలేదని దీన్ని ఎన్నికల ముందు ప్రధానాంశంగా ఎంచుకున్న లోకేశ్ అన్న మాట ప్రకారం మాట నిలబెట్టుకుంటున్నారని అన్నారు.

అక్షయ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : గుంటూరు అమరావతి ఒలంపియాడ్ ఎడ్యుహబ్ ఆధ్వర్యంలో జరిగిన ఎగ్జామ్స్‌లో స్థానిక అక్షయ విద్యాలయం విద్యార్థులు పాల్గొని ఘనవిజయం సాధించారు. పరీక్షల్లో ఐదుగురు ప్రథమ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి, విద్యా సంస్థ స్థాపకులు లక్ష్మణరావు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను విద్యాలయం ఛైర్మన్ వెలగా రాఘవయ్య చౌదరి, కరస్పాండెంట్ వెలగా శ్రీవల్లి అభినందించారు.

నేడు శిల్పకళా ప్రదర్శన

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కృషితో రాజ మహేంద్రవరంలో అమరావతి చిత్రకళా వీధి పేరులో ఏప్రిల్ 4న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో చిత్ర, శిల్పకళా ప్రదర్శన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ ప్రదర్శనలో తెనాలి నుండి కాటూరి ఆర్ట్ గ్యాలరీ శిల్పకళ ప్రదర్శించ నున్నట్లు ప్రముఖ శిల్పకారులు కాటూరి వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ ప్రదర్శనలో ప్రదర్శించనున్న విగ్రహాలను తెనాలి కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ఎస్పీ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెనాలి ప్రతిష్టను మరోసారి ప్రదర్శించానికి అవకాశం దక్కడం గర్వించదగిన విషయమని అభిప్రాయపడ్డారు. తెనాలి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకు వెళ్ళడంలో కాటూరి ఆర్ట్ గ్యాలరీ గొప్ప కృషి చేస్తుందని, తెనాలి ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. అనంతరం కాటూరి వెంకటేశ్వరరావు, వారి కుమారులు రవిచంద్ర, శ్రీహర్షలు వారిని శాలువాలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు.

నేడు లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 ఏడాదికి సంబంధించి ఆన్‌లైన్ బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ అండ్ మోనిటరింగ్ సిస్టం(ఓబీఎంఎంఎస్)లో ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఈ నెల 4వ తేదీ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

వైసీపీ నాయకులకు సత్కారం

విశాలాంధ్ర-దాచేపల్లి : వైసీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగాల సింగరయ్య, మైనార్టీ విభాగం గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభానీ (టమాట) ని గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. వారిలో షేక్ ఘన్ను బుడే, షేక్ హుస్సేన్ (పాప), మున్నా, లాలు, పెద బోడా, పూల బుడే, ఆచారి, గౌస్ మొహిద్దీన్ ఉన్నారు.

ఏపీవోగా గంగవరపు బాధ్యతలు

విశాలాంధ్ర - దాచేపల్లి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దాచేపల్లి ఏపీవోగా గంగవరపు జయ చంద్ర కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న కొరటా మల్లికార్జునరావు దుర్గి మండలానికి బదిలీ అయ్యారు. దాంతో రెంట చింతల మండలం నుంచి జయచంద్ర కుమార్ ఇక్కడకు వచ్చారు. ఈ నేపథ్యంలో సిబ్బంది ఆయనను అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల : వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అఫీషియల్ చైర్ పర్సన్ సిహెచ్ స్వరూప అన్నారు. పట్టణంలోని సాగర్ రోడ్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కరుణాకర్ బాబు, మేనేజర్ బలరాంరెడ్డి, సూపర్వైజర్ టిసిహెచ్ అంజిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ టి నరసింహారావు, సీఈవో ఇనకంటి కోటయ్య, సూపరిం టెండెంట్ రహంతుల్లా, సోమరౌతు బ్రహ్మేశ్వరరావు, రాజాసాగర్ రెడ్డి, కోటిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ర్యాంకులు సాధించిన సెయింట్ ఫిలోమినాస్ విద్యార్థులు

విశాలాంధ్ర- రొంపిచర్ల: స్థానిక బీసీ కాలనీలో గల సెయింట్ ఫిలోమినాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ ఇంగ్లీష్ ఎండెవర్ అవార్డుకు ఎంపికయ్యారని స్కూల్ సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ కె.పి.జైయన్, డైరెక్టర్ కె.పి.లిస్సిజోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆ అవార్డుకు సంబంధించి నిర్వ హించిన పరీక్షల్లో తమ స్కూల్కు చెందిన విద్యార్థులు పలు ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంఇఓ-2 డి.బ్రహ్మేశ్వరరావు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.పి.జైన్, డైరెక్టర్ కె.పి.లిస్సిజోష్, ఉపాధ్యాయులను అభినందించారు.

తల్లిని హత్య చేసిన తనయుడు

విశాలాంధ్ర-బొల్లాపల్లి: తల్లికి మతిస్థిమితం సరిగా లేక పోవటంతో తనకు పెళ్లి కావటం లేదని మనస్తాపంతో తల్లిని కుమారుడు హత్య చేసిన సంఘటన బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరు గ్రామంలో చోటు చేసుకుంది. వినుకొండ రూరల్ సీఐ బి.ప్రభాకర్ వివరాల మేరకు బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన చిన్న నరసయ్య, సోమమ్మ(65)కు ఐదు గురు సంతానం.వీరిలో చిన్న కుమారుడు బాదరయ్యకి వివాహం కాకపోవటంతో తల్లిదండ్రుల వద్దే వుంటున్నారు. ఇదిలా వుంటే తన తల్లికి మతి స్థిమితం సరిగా లేకపోవటం వలన తనకు వివాహం కావటం లేదని విసుగు చెంది తల్లితో గొడవ పడి సోమమ్మ ను కొట్టి చంపినట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజలకు ఆర్టీసీని మరింత చేరువ చేస్తున్నాం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర ప్రజలకు ఆర్టీసీని మరింత చేరువ చేస్తూ వస్తున్నామని ప్రభుత్వ చీఫ్విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. విద్యుత్ వాహనాల వైపు సంస్థను నడిపించడం ద్వారా భవిష్యత్లో ప్రజలపై ఛార్జీల భారం, కాలుష్యం సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. వినుకొండ ఆర్టీసీ డిపో పరిధిలో 2కొత్త బస్సులను గురువారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వినుకొండ-విజయవాడ ఎక్స్ప్రెస్ సర్వీసులు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విశాల దృక్పథంతో గ్రామీణ ప్రాంతాలకు కూడా ఆర్టీసీ సేవలను విస్తరిస్తున్నారని అన్నారు. గతంలో ఇదే వినుకొండ డిపోలో 20కి పైగా డీలక్స్, లగ్జరీ, సూపర్ లగ్జరీ, ఇంద్రా బస్సులు ప్రవేశపెట్టారని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 1489 కొత్త బస్సులు ప్రారంభమైనట్లు తెలిపారు. త్వరలో మరో 1400 బస్సులు రానున్నాయన్నారు. ఈ సందర్భంగానే ఆర్టీసీపై జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. వాళ్లు 4సార్లు పెంచి ప్రజలపై భారం మోపినా, సామాన్యులకు ఎలాంటి సౌకర్యం కల్పించలేదని, కార్మికుల్ని ఆదుకోలేదు, డిపోలను మెరుగుపరచలేదని అన్నారు. పైగా ఆస్తులను అమ్మేందుకు సిద్ధమయ్యారని, ప్రజలు ఓడించక పోయి ఉంటే మొత్తం తాకట్టుల్లో పెట్టేసేవారన్నారు. వినుకొండలో కొత్త డిపో నిర్మాణానికి రూ.17 కోట్లు అవసరమని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ డా. దస్తగిరి, రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పారా లక్ష్మయ్య, కూటమి నేతలు యార్లగడ్డ లెనిన్ కుమార్, పి.వి. సురేష్ బాబు, పి. దాసయ్య, పల్నాడు జిల్లా డిపిటిఓ. ఎం. మధు, డి.ఎం. కె.నాగేశ్వరరావు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్కే కాజా, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పరిషత్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: డిపో ప్రాంగణంలో కార్మిక పరిషత్ నూతన కార్యాలయం ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జీవీతోపాటు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జున రావు, కార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.శేషగిరి రావు, రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వై.రమేష్, గుంటూరు జిల్లా కార్యదర్శి యం.రాజేష్, పల్నాడు జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పోట్లూరి. సైదారావు, వెటనరీ స్టేట్ కౌన్సిల్ చైర్మన్ పారా లక్ష్మయ్య, సీనియర్ న్యాయవాది నలబోతుల రామ కోటేశ్వర రావు, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, బి.వి. నాగేశ్వరరావు, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, బిజెపి నాయకులు వై.లెనిన్, కౌన్సిలర్లు లింగమూర్తి, సురేష్, పూర్ణ, కోటేశ్వరరావు, తిరుపతి రాయుడు, డిపో అధ్యక్షులు రాఘవ, సెక్రటరీ రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ పేరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధీ, డిపో కమిటీ, యూనియన్ సభ్యులు, అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పిడుగు రాళ్ల : పిడుగురాళ్ల పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం నూతన ఎక్స్ప్రెస్ బస్ సర్వీస్ను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. స్థానిక డిపోలో గురువారం అదనపు సర్వీస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల - విజయవాడ నూతన బస్ సర్వీస్ తోపాటు గత కొన్నేళ్ళుగా నిలిచిన పిడుగురాళ్ల - పిన్నెల్లి గ్రామ బస్ సర్వీస్ లను ఎమ్మెల్యే యరపతినేని జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ద్వారా అవసరమైన బస్సు సర్వీసులను నడుపుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు పిన్నెల్లి గ్రామానికి వీళ్ల తరబడి వాన సౌకర్యం లేక పడుతున్నారు అందులో నుంచి బస్సు సర్వీస్ పునరుద్ధరణతో గ్రామస్తులు రాకపోకలకు ఉన్న అంతరాయం తొలగిపో యిన్నట్లైనన్నారు. అనంతరం మార్కెట్ యార్డు ముందు లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్ అండ్ ఓనర్స్ అసోషియేషన్ తాత్కాలి కంగా ఏర్పాటు చేసిన టాక్సీ స్టాండ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడు ప్రభుదాస్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జక్కి ప్రభుదాస్ కుటుంబానికి స్థానిక మాల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మాల సంఘం నాయకులు బొబ్బిలి చంద్ర శేఖర్,కట్టారాజు రూ. 14000 నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. అనంతరం బొబ్బిలి చంద్రశేఖర్ మాట్లాడుతూ జక్కి ప్రభుదాస్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అన్నారు.ఆయన కుంటుబానికి అండగా ఉంటామని తెలిపారు.

పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దుర్గి: ప్రతిఒక్కరూ పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలని,ప్రాతాల అభివృద్ధికీ నేను సైతం అంటూ ముందుకు రావాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మండల పరిధిలోని కోలగుట్ల గ్రామంలో దాదాపు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీ యండ్లపల్లి చంద్రమౌళి, శ్రీమతి అరుంధతి కమ్యూనిటీ హాల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకులు గ్రామ కరణాలుగా, ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన పెద్దరికాన్ని మరవకుండా స్వగ్రామానికి ఏదో ఒకటి చేయాలని వారి పిల్లలు ఆలోచించి, రుణం తీర్చుకోవడం ఆదర్శనీయమన్నారు. గ్రామాభివృద్ధిలో భాగస్వాములుగా మారిన యండ్లపల్లి కుటుంబాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించి, సన్మానించారు. అలానే కమ్యూనిటీ హాలు పక్కనే నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి టీడీపీ వారితో మాట్లాడి తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. యండ్లపల్లి కుటుంబ సభ్యులు, ఎంపీపీ యేచూరి సునీత, సాయి శంకర్, లింగా పుల్లయ్య, గరిణె రమేష్, దుర్గెంపూడి జానికిరామయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీవో మల్లికార్జునరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర -దుర్గి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఏపీవోగా కొరటా మల్లిఖార్జున రావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఏపీవోగా పనిచేసిన జి.చినవెంకటేశ్వర్లు బదిలీపై రెంటచింతల వెళ్లారు. దీంతో రెంటచింతల ఏపీఓగా పనిచేస్తున్న మల్లికార్జునరావు బదిలీపై దుర్గి మండలానికి వచ్చారు. టీఏలుగా గోవింద్ నాయక్,విజయ కుమారి,సీఈఓగా అరుణ్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

పశువుల కోసం నీటి తొట్టెల నిర్మాణం

విశాలాంధ్ర - దాచేపల్లి : వేసవి ఎద్దడి నివారణ కోసం పశువులకు నీటి తొట్టెలు నిర్మిస్తున్నట్లు ఏపీవో గంగవ రపు జయచంద్ర కుమార్ చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ మూడు నెలల ప్రాధాన్యతా అంశాల్లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో పశువుల సంరక్షణ కోసం తగిన మేరకు నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగానే గురువారం కేసానపల్లి పంచాయతీ పరిధిలో భూమి పూజ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ గుండెబోయిన కావ్య, కూటమి శ్రేణులు, ఉపాధి పథకం ఉద్యోగులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- విజయపురిసౌత్: స్థానిక ఫిల్టర్ హౌస్ వద్ద ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ మీసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం బొల్లా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ వేసవి కాలం దృష్ట్యా చలి వేంద్రం ఏర్పాటు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొబ్బిలి చంద్రశేఖర్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఊరే మార్క్,కట్టారాజు, జయరావు, రాంచంద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దత్త సాయి సన్నిధిలో అన్నసంతర్పణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం, జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో గురువారం పురస్కరించుకొని శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేక అర్చన పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని శ్రీ దత్త సాయికి ప్రత్యేక ప్రదక్షిణ పూజా కార్యక్రమం నిర్వహించి, దీప కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ దత్త సాయి సన్నిధి నిర్వాహకులు డాక్టర్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అయినవోలు హనుమంతరావు, మహిళా భక్తులు పాల్గొన్నారు

బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర- పెదకూరపాడు: పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గ బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం గురువారం ఎన్నికల నమోదు అధికారి, ఐసిడిఎస్ పిడి యం. ఉమాదేవి అధ్యక్షత జరిగింది. స్థానిక షాదిఖానాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐదు మండలాల తహశీల్దార్లు, ధనలక్ష్మి, దానియేలు, శ్రీనివాసరావు. ఎస్కే ఫాతిమాలతో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరమళ్ల కిషోర్‌కు నివాళి

విశాలాంధ్ర-అమరావతి: మండల పరిధిలోని కర్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరమళ్ళ కిషోర్ ఇటీవల మృతి చెందారు. గురువారం రాష్ట్ర తెలుగుదేశం రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్య ధార వసంతరావు పల్నాడు జిల్లా తెలుగు రైతు సంఘం కార్యదర్శి భవిరిశెట్టి వెంకటేశ్వరరావు మండల తెలుగుదేశం.పార్టీ నాయకులు తదితరులు పాల్గొని కిషోర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు

380 మందికి ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-మాచర్ల : యువతకు నూరు శాతం ఉపాధి అవకాశాలు సీఎం చంద్రబాబు ప్రభుత్వంలోనే సాధ్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక ఎస్ కే వి ఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం అమర్ రాజా కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో 600 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఎంపికైన 380 మంది ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదుగా కంపెనీ ఎంపిక ధృవపత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

విద్యార్థి సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా, పలకలూరులో ఎటువంటి ప్రభుత్వ ఇంటర్ బోర్డు అనుమతులు లేకపోయినా సంకల్ప జూనియర్ కళాశాల యాజమాన్యం అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తుందని ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులను ఆకర్షించుకోవడానికి స్కాలర్‌షిప్ టెస్ట్ పేరుతో గురువారం నిర్వహిస్తున్న టెస్ట్‌ను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఇంటర్‌మీడియట్ బోర్డు అధికారులకు సమాచారం ఇవ్వగా తక్షణమే అధికారులు కళాశాల వద్దకు చేరుకుని స్కాలర్ షిప్ టెస్ట్ నిలిపివేశారు. ఉన్నతాధికారులతో సమీక్ష జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం మాట్లాడుతూ సంకల్ప జూనియర్ కళాశాల విద్యా సంస్థల వారు విద్యా సంవత్సరం మొదలు కాకముందే అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. ఈ విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక పక్క ప్రభుత్వం, విద్యాశాఖ అధికా రులు అకాడమిక్ ఇయర్ మొద లు పెట్టాకే అడ్మిషన్స్ చేసుకో వాలని జీఓలు తెస్తున్నా... కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమాలను పాటించకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే అలాంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పది, ఇంటర్ విద్యా ర్థులు పరీక్షలు పూర్తి చేసుకుని పది రోజులు కూడా కాకముందే జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లం ఘిస్తూ బ్రిడ్జి కోర్సుల పేరుతో తరగతులు నిర్వహి స్తున్నారని అన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు తిరుమలరావు, సలాం, మదన్, మీరావలి, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్, కిరణ్, వీరాంజనేయులు, వంశీ, ఎనోష్ పాల్గొన్నారు.

ఉద్యోగుల పక్షపాతి చంద్రబాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కొల్లిపర తహశీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అంది బాలచంద్రమౌళి అధ్యక్షతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉద్యోగుల సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతా సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఉద్యోగులకు ఈ నెలలో రూ.6,200 కోట్ల బకాయిలను వారి ఖాతాలో జమ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జనవరి నెలలో కూడా రూ.1100 కోట్లను ఉద్యోగుల ఖాతాలో జమ చేసి ఉద్యోగుల పక్షపాతిగా ఉన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె.వంశీకృష్ణ, ఏపీజీఈఏ ట్రెజరర్ తెప్పారెడ్డి మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుంటూరు పూర్ణ ప్రసాద్, ఎం.ఆదిలక్ష్మి, క్రియాశీలక సభ్యులు సంగెపు శ్రీనివాసరావు, పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, ఎలివీవీ ప్రసాద్, మహమ్మద్ ఖాజా మొహిద్దీన్, ఈ.సురేంద్రరెడ్డి, బి.శ్రీనివాసమూర్తి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో

E.P No. 19 / 2016 in O.S. No. 206 / 2010

Between:

బిల్లా శ్యాం సైమన్@శ్యాముసైమన్ మోహనరావు ....డి.హెచ్.ఆర్.

మరియు

శాసం వెంకటేశ్వర్లు(డైడ్) మరియు పగైరా ...జె.డి.ఆర్స్

ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు ది.22-04-2025వ తేది ఉ॥గం॥10-30ని॥ల లగాయతు బహిరంగవేలము వేయుదురు. కావున పాటదారులు వేలం షరతులు కోర్టులో తెలుసుకొని పాటలో పాల్గొనవచ్చును.

Schedule: Guntur Dt., at Present Palnadu Dt., Narasa Raopet Regd. Dist., Piduguralla SRO Limits, Pidugu Ralla Mandal, Piduguralla (V), D.No. 578/2, an extent of Ac. 1.76 cents out of which Residential Mud Terraced house built in 50Sq.Yds. having door No.1-81 bounded by: **East:**Bazar,**South:** House of Kola Venkaiah, **West:** Bazar, **North:** House of Sanam Pullaiah.

DHR Value : Rs. 1,00,000/-

Ameena Value : Rs. 4,00,000/-

వేలం వాయిదా తేది: **22-04-2025**

ఫర్‌దర్ హియరింగ్ : **29-04-2025.**

నోట్ : ఇ.సి. దాఖలా మార్టుగేజీకి లోబడి పాట పాడుకొన వలెను.

కరణము కాశీవిశ్వనాథ్, ఆచంట శ్రీనివాసరావు,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్స్, గురజాల, పల్నాడుజిల్లా.

LOSS OF PASSPORT

I, **JONNALAGADDA VIKRAM KUMAR** (Cell: **90140 69738**) S/o. **Jonnalagadda Bala Showry**, R/o. Door No: 41-8-945, 3/4 Arundathi Nagar, Guntur, Guntur District, A.P. I lost my original **Passport No: P3741484** while I was traveling from my house to RTC Bus Stand, Guntur for xerox purpose on 21-03-2025. If anybody finds it, please inform me.

టీడీపీ, జన సేన ముస్లింలకు వ్యతిరేకమైన చట్టాన్ని సమర్థించడం దారుణం

విశాలాంధ్ర-నరసరావుపేట: పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు అనేది రాజ్యాంగ విరుద్ధమైన బిల్లు అని, రాజ్యాంగం లోనిఆర్టికల్ 14 ,25,26 లను ఉల్లంఘించి ఈ బిల్లును ప్రవేశ పెట్టారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సవరణ వల్ల వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని ,ముస్లిం సమాజం యావత్తు ఆందోళనలో ఉన్నారని వెల్లడించారు. వక్ఫ్ బోర్డులో ఉన్న తొమ్మిది లక్ష ఎకరాల ఆస్తులు ఈ నిబంధన వల్ల అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం నెలకొందని వెల్లడించారు.ముస్లిం సోదరుల హక్కులు కాల రాయకూడదని , ఇటువంటి మతపరమైన బిల్లులు సవరణ చేసేటప్పుడు ముస్లిం సోదరులను చర్చలకు పిలవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో షేక్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఖాజావలి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సాగు విధానాలపై కేరళ రైతుల బృందం సంతృప్తి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ఏపీసీఎన్ఎఫ్ ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కేరళ రైతుల బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. డీపీఎం రాజకుమారి, టీఎల్ శ్రీనివాసు, టీఎల్, ఎన్ఆర్ఓ హుమాయూన్లు స్వాగతించారు. గురువారం కేరళ రైతు బృందం తొలుత మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలో రైతు శ్రీనివాస్ రెడ్డి క్షేత్రాన్ని సందర్శించి ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు చేస్తున్న అరటి ఏ గ్రేడ్ నమూనా, అంతర పంటలను పరిశీలించారు. ఆకుకూరలు, కూరగాయల పంటల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో దాగివున్న శాస్త్రీయతను ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి, థిమాటిక్ లీడ్ శ్రీనివాసులు వివరించారు. కౌలు రైతు మల్లి కార్జున సాగుచేసిన బంతి, రాటూన్ రకం అరటి పంటలను పరి శీలించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం సాగు విధానాలు, పెట్టుబడి, రాబడి తదితర విషయాలను రైతు కుటుంబంతో అడిగి తెలుసుకున్నారు. హెల్త్ అండ్ న్యూట్రిషన్ విధానాలను, ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల సభ్యుల పాత్రను తెలుసుకున్నారు. అలాగే రైతు వసంతకు చెందిన పసుపు ఏ గ్రేడ్ మోడల్, న్యూట్రి గార్డెన్ సందర్శించిన రైతు బృందం సంతృప్తిని వ్యక్తం చేశారు.

CHANGE OF NAME

My name is Sarita Sahu, w/o Aruna Kumar Sahu. In my 10th class marksheet cum certificate my name was **Sarita Kumari Sabat**, w/o Sadasiva Sabat (before marriage) After marriage my name was changed from **Sarita Kumar Sabat to Sarita Sahu** & both the names belongs to me only. Now permanently my name changed as **Sarita Sahu** in every document.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, రాజీవ్‌గాంధీ నగర్ 3వ లైను, డోరు నెం.7-6-853/బిరు కాపురస్తులు గంజి చంద్రమౌళి గారి భార్య **గంజి సాంబ్రాజ్యం** (సెల్: 8885394391) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు సిటి, రాజీవ్‌గాంధీ నగర్ 3వ లైను డి.నెం.384 నందలి 85-8/9 చదరపు గజముల ఆస్తి కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.15-11-2010న గంజి చంద్రమౌళి అను ఆమె భర్త గారి నుండి దఖలు దస్తావేజు నెం.11042/2010 రుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది. అయితే సదరు దస్తావేజునకు లింకు దస్తావేజు అనగా ది.20-05-1977 న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.**2420/1977**ఒరిజినల్‌ను **ది.21-03-2025**న నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం ఆటోలో వెళ్ళు చుండగా ఎక్కడో మార్గమధ్యలో జారిపడిపోయినది.

సదరు లింకు దస్తావేజు నెం. 2420/1977 ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్, కొబాల్డ్‌పేట, గుంటూరు. సెల్ నెం. 93941 55522

ప్రవేశ పరీక్ష పాసై ఉన్నత విద్య అభ్యసించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డీ.ఫార్మశి విద్యార్థులు ఈ-సెట్ ప్రవేశ పరీక్ష రాసి బీ.ఫార్మశీ/ఎం.ఫార్మశీ లాంటి ఉన్నత విద్యను అభ్యసించి తద్వారా ఉన్నతమైన పదవులు పొందాలని కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ డాక్టర్ ఎస్.మధుసూధన రావు పేర్కొన్నారు. స్థానిక హిందూ ఫార్మశీ కళాశాలలోని డీ.ఫార్మశీ రెండవ సంవత్సరం విద్యార్థులకు తమ జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీ.ఫార్మశీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో, ఈఎస్ఐ, సీజీహెచ్ఎస్ సంస్థలు, రిటైల్ సేల్స్ రంగాలలో...ఫార్మా పరిశ్రమలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. వీడ్కోలు సభ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, డీ.ఫార్మశీ అధ్యాపకులు వి.సుధారాణి, ఎస్.మేఘన సంధ్య, టి.మేరీ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గురజాల వారి కోర్టులో

E.P. : 43/22 IN O.S : 6/2016

బిట్వీన్ :

తక్కెళ్ళపాటి సాంబయ్య - డి.హెచ్.ఆర్.

వర్సెస్

తక్కెళ్ళ పాటి వీరయ్య - జె.డి.ఆర్.

జె.డి.ఆర్‌కు చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని ది.24-4-2025వ తేదీన పైకోర్టులో బహిరంగ వేలం జరుపబడును. కావలసినవారు పైకోర్టులో పై తేదీన హాజరు అయి బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : మాచర్ల టౌన్ మరియు మండలం, మండాది రోడ్డులో గల సర్వే నెంబరు : **1050/A** లోని 242 చదరపు గజాల ఖాళీ స్థలంకు హద్దులు : **తూర్పు:** బవనం వెంకాయమ్మ ఆస్తి, **దక్షిణం :** ముంద్ర లక్ష్మరాజు ఆస్తి, **పడమర:** గోనుగుంట్ల సైదయ్య ఆస్తి, **ఉత్తరం :** బజారు.

డి.హెచ్.ఆర్ విలువ : **7,00,000/-**

అమీనా విలువ : **15,00,000/-**

వేలం తేదీ : **24/4/2025**

ఫరదర్ హియరింగ్ తేదీ : **11/5/2025.**

జె.నాగేశ్వరరావు, బీకాం, బియల్
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
సెల్ నెం: 9440450973, మాచర్ల.

టెండరు ప్రకటన

గుంటూరుజిల్లా, పొన్నూరు(మం), వల్లభరావుపాలెం గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన సామాన్లు సరఫరాచేయుట కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని **ది.11-04-2025** మధ్యాహ్నం గం॥**12-00**ల వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం గం॥**3-00**ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏకారణము తెలుపకయే టెండర్లు వాయిదావేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పనివేళల యందు సంప్రదించవచ్చును.

వ.నెం.	సప్లయిచేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2025-2026 సం॥నకు ఎలక్ట్రికల్ సామానులు సరఫరాచేయుట	200
2.	2025-2026 సం॥నకు P.H. సామానులు సరఫరాచేయుట	200
3.	2025-2026 సం॥నకు P.W.S. & చేతిపంపు సామానులు సరఫరాచేయుట.	200
4.	2025-2026 సం॥నకు స్టేషనరీ సామానులు సరఫరాచేయుట	100

తేది : **03-04-2025**
ప్రదేశము : వల్లభరావుపాలెం

(సం॥)వి. శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, వల్లభరావుపాలెం

టెండరు ప్రకటన

గుంటూరుజిల్లా, పొన్నూరు(మం),మునిపల్లె గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని **ది.11-04-2025** మధ్యాహ్నం గం॥**2-00**ల వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం గం॥**3-30**ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏకారణము తెలుపకయే టెండర్లు వాయిదావేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పనివేళల యందు సంప్రదించవచ్చును.

వ.నెం.	సప్లయిచేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2025-2026 సం॥నకు ఎలక్ట్రికల్ సామానులు సరఫరాచేయుట	200
2.	2025-2026 సం॥నకు చేతిపంపు సామానులు సరఫరాచేయుట	200
3.	2025-2026 సం॥నకు P.H. సామానులు సరఫరాచేయుట	200
4.	2025-2026 సం॥నకు స్టేషనరీ సామానులు సరఫరాచేయుట	100

తేది : **03-04-2025**
ప్రదేశము : మునిపల్లె

(సం॥)వి. శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, మునిపల్లె

విశాలాంధ్ర

ఈత కొలను ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక శ్యామల నగర్ లోని రవీంద్ర నగర్‌లో ఈత కొలనును ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఇంచార్జి మేయర్ సజిల గురువారం ప్రారంభిం చారు. గతంలో మరమ్మతులకు గురయిన ఈ స్విమ్మింగ్ పూల్‌ను సుమారు రూ.25 లక్షలతో అభివృద్ధి చేసి ప్రజ లకు అందుబాటులోకి తెచ్చారు. స్విమ్మింగ్ పూల్‌ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, స్థానిక కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్‌లతో కలిసి ఎమ్మెల్యే ఇటీవల పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే అన్ని వనరులను సమకూర్చటం కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దానియేలు, వేమా విజయ్ కాంత్, వై సుబ్రహ్మణ్యం, నాగ భూషణం, జెట్టి బాజీ బాబు, దామచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మద్యం సేవనంపై దాడులు

విశాలాంధ్ర-నరసరావుపేట: ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ పార్టీ పోలీసులతో బహిరంగ మద్యం సేవనం, మద్యం మత్తులో వాహనాల నడపటం, త్రిబుల్ రైడింగ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల లో భాగంగా బహిరంగంగా మద్యం సేవిస్తూ పట్టుబడిన పలువురిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారిపై , త్రిబుల్ రైడింగ్ చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయబడినట్లు సీఐ ఎంవీ చరణ్ తెలిపారు. ప్రజలు చట్టాలను కచ్చితంగా పాటించాలని, బహిరంగ మద్యం సేవనం, మద్యం మత్తులో డ్రైవింగ్ , త్రిబుల్ రైడింగ్ కు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

కొండవీటి వాగు పనులు ముమ్మరం

విశాలాంధ్ర-తుళ్ళూరు: అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం శాఖమూరు వద్ద కొండవీటి వాగు కెనాల్ పనులు పరుగులు పెడుతు న్నాయి. 16జేసీబీలు, 60 లారీలతో పనులు వేగంగా చేస్తున్నారు. ప్రస్తుతం శాఖమూరు సెంట్రల్ పార్క్ లోని లేక్లో డి వాటరింగ్ పనులు పూర్తయ్యాయి. తర్వాత రిజర్వాయర్కు సంబంధించిన కాంక్రీట్ వర్క్స్ ప్రారంభిస్తారు. ఎన్-14 ఈ-8 వద్ద కూడా ఈ కాలవ పనులు జరుగుతున్నాయి.

రెండు ఆసుపత్రులకు జరిమానా

విశాలాంధ్ర-నరసరావుపేట: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ-పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ డిసిప్లినరి కమిటీ సమావేశం గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 30 ఫిర్యాదులను కమిటి సభ్యులు విచారణ చేసి అందులో డబ్బులు వసూలు చేసిన రెండు హాస్పిటల్స్‌కు జరిమానా విధించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పేషెంట్లకు బిల్లులు లేకుండా నగదు రహిత వైద్యం అందిచేలా ఆసుపత్రి యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ బి. రవి, డీసీహెచ్‌వో డా. బి.వి. రంగారావు, ఎన్టీఆర్ వైద్య సేవ, జిల్లా కో ఆర్డినేటర్ డా. జి. చంద్ర శేఖర్ వైద్య సేవ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జ్‌గా జేసీ భార్గవ్ తేజ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థకు పర్సన్ ఇన్‌చార్జ్‌గా జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

రేపు జేబీ శ్రీధర్ సంస్మరణ సభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి అహోరాత్రులు పనిచేసిన నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రజా ఉద్యమకారుడిగా పేరు తెచ్చుకున్న అమరజీవి కామ్రేడ్ సీపీఐ జేబీ శ్రీధర్ సంస్మరణ సభ శనివారం బాపట్లలో జరుగుతుందని సీపీఐ నాయకులు ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కోరారు. బాపట్లలోని జిల్లా కార్యాలయంలో సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో పార్టీ పు:న నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా ఉద్యమాల నేతగా ఎదిగిన కమ్యూనిస్టు జేబీ శ్రీధర్ గత నెల 23వ తేదీన ఆనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన శనివారం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు ఆయన సంస్మ రణ సభను ఏర్పాటు చేశా మన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామ కృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, బావూడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, సీపీఐ (ఎం)జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు గంటా అంజిబాబు, ఎ.పి. వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామ్రేడ్ సిహెచ్. కోటేశ్వరరావు, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆవు ల శేఖర్, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్.వెంకట్రావు, బి.ఎస్.పి. నియోజకవర్గ కన్వీనర్ గుదె రాజారావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, సీపీఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, ఎ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్, సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మ్రేధా శ్రీనివాసరావు తదితర రాష్ట్ర జిల్లా ప్రముఖులు హాజరుకానున్నట్లు సింగరకొండ తెలిపారు.

మతోన్మాద విధానాలు విడనాడాలి: సీపీఐ

విశాలాంధ్ర-నరసరావుపేట: కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలింభిస్తూ, కార్పొరేట్లకు దోచిపెడుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు అన్నారు. దేశ వ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా 12వ రోజు నరసరావుపేట 25వ వార్డు లెనిన్ నగర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు ప్రధాని నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ, రాయితీలు కల్పిస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలు మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు విద్య, వైద్యం అందటం లేదని ఆరోపించారు. సీపీఐ చేస్తున్న పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రజా కంటక ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు దేశ వ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమాలు కొనసాగనున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఏ మదన్ మోహన్ రాజు. ఆదిత్య,ఎస్.కె చిన్న జాను ,సైదా, జక్రం చిన్న సైదా, యాకోబు, చంద్రపాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

9న గుంటూరులో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్మార్ట్ టెక్స్, జీఎంసీ ఆధ్వర్యంలో త్వరలో గుంటూరు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని, అందులో భాగంగా ఈ నెల 9న స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మాక్ ఇంటర్యూ, రిజిస్టేషన్ జరుగుతుందని, నగరపాలక సంస్థ పరిధిలోని 10వ తరగతి నుంచి పీజీ, ఐటీఐ, డిప్లొమా చదివిన, ఇంజినీరింగ్, ఫార్మసి, నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్టేషన్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. గురువారం స్మార్ట్ టెక్స్ చైర్‌పర్సన్ దివ్యతో కలిసి జాబ్ మేళా పోస్టర్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో ఆవిష్కరించారు. సుమారు 50 కంపెనీల నుంచి ఉద్యోగాలు అందించేలా గుంటూరు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామన్నారు. ఐటి, నాన్ ఐటి, బ్యాంకింగ్, ఫార్మసీ, నర్సింగ్ రంగాల్లోని వివిధ కంపెనీలు నిర్వహించే ఉద్యోగాల కల్పనకు, ఈ నెల 9న విజ్ఞాన మందిరంలో రిజిస్టేషన్ జరుగుతుందన్నారు. ఆసక్తి కల్గిన నిరుద్యోగ యువత రిజిస్టేషన్ చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో మెరుగైన వసతులు కల్పిస్తాం: డీపీటీఓ



విశాలాంధ్ర-వినుకొండ: ఆర్టీసీ డిపోను అత్యంత ఆధునీకరంగా విస్తీర్ణ పరిచి ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని పల్నాడు జిల్లా డిపిటిఓ ఎం.మధు అన్నారు. గురువారం 2 నూతన బస్సులు ప్రారంభించేందుకు వినుకొండ డిపోకు వచ్చిన ఆయన విశాలాంధ్రతో మాట్లాడారు. బస్టాండ్ ఆధునికరణకు 17 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించి ఆర్టీసీ ఎండీకి పంపామని, ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే పనులు వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. నిధులు విడుదలపై ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు కూడా మరోసారి వివరించామని అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు విడుదల చేసేటట్లు చూస్తానని హామీ ఇచ్చారని మధు తెలిపారు. వినుకొండ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే షెడ్యూల్ బస్ సర్వీసులు కొన్ని ఆపుతున్నారని విశాలాంధ్ర ప్రశ్నించగా వాస్తవమేనని కండక్టర్లు, డ్రైవర్లు కొరతే కారణమని, కొత్త వారిని తీసుకుంటున్నామని బదులిచ్చారు. అలాగే డిఎం కార్యాలయంలో సూపర్వైజర్ల వింగ్‌లో, గ్యారేజీలో సిబ్బంది కొరత ఉందని, ఆ ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్యారేజి డీజిల్ బంకులో ఆయిల్ నిల్వ వాడకాలపై లెక్కలు ఆరా తీశారు. కాగా గత 2023 ఫిబ్రవరి మాసంలో తొమ్మిది వేల లీటర్ల డీజిల్ గోల్మాల్ పై విశాలాంధ్ర ప్రశ్నించగా, అప్పటి అధికారులపై చర్య తీసుకున్నారని ఆ వ్యవహారం అంతా ఆర్టీసీ ఉన్నతాధికారులు విచారించారని అన్నారు. అలాగే బస్టాండ్ ఆవరణలో టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ వాటర్ పూర్తిస్థాయిలో సరఫరా అయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. డిపో మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలిచ్చే ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-మంగళగిరి : దాదాపుగా దశాబ్దాల కాలం నాటి పేద ప్రజల కల నెరవేర్చనున్న మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ తలపెట్టిన బహత్తరమైన కార్యక్రమానికి డాన్ బాస్కో స్కూల్ పక్కన ఉన్న ప్రాంగణం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం పరిశీలించారు. శుక్రవారం పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పేద ప్రజలకు పట్టాలు స్వయంగా అందజేయనున్న మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా రోజుకి దాదాపుగా 2000 మంది కార్యక్రమానికి హాజరవుతున్నారని దానిలో భాగంగా పార్కింగ్, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు పటిష్టంగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిశీలించిన వారిలో మంగళగిరి గ్రామీణ సీఐ వై.శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, టీడీపీ కిష్రాయపాలెం అధ్యక్షులు ఆవల రవికిరణ్ ఉన్నారు.

ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని డిఆర్ డిఎ పిడి ఝాన్సీ రాణి అన్నారు. స్థానిక మహిళాభివృద్ధి మండల సమాఖ్య కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యానిమేటర్లకు, విఓఎలకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న డిఆర్ డిఎ పిడి ఝాన్సీ రాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు ప్రణాళిక రూపకల్పన చేస్తున్నారని అన్నారు. దీనికి తగ్గట్టుగా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా యానిమేటర్లకు, స్వయం సహాయక సభ్యులకు సమావేశం ఏర్పాటు చేసి జీవనోపాధి కొరకు వార్షిక ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపియం హనుమానాయక్, ఎపియం సోమశేఖర్, సిసిలు మల్లేశ్వరరావు, సత్యనారాయణ, రాజు, ఆదిలక్ష్మీ, పార్వతి, అకౌంటెంట్ రాధిక, యానిమేటర్లకు, విఓఎలు, సిబ్బంది పాల్గొన్నారు.

నెలలు తరబడి వేతనాలు రాకపోతే ఎలా?

విశాలాంధ్ర-పెదకూరపాడు: నెలలు తరబడి వేతనాలు రాకపోతే ఎలా అని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ఉపాధి హామీ బైక్ యాత్ర బృందానికి ఉపాధి హామీ కూలీలు తమ వినతిని వినిపించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి హామీ బైక్ యాత్ర గురువారం మండలంలో బలుసుపాడు, పరస, 75 తాళ్లూరు, పెదకూరపాడు, లగడపాడు గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు పనులు చేసి ఐదారు వారాల అయినప్పటికీ కూడా వేతనాలు రాకపోతే ఏ విధంగా కుటుంబ అవసరాలు తీరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసి ఆరు, ఏడు వారాలైనప్పటికీ వేతనాలు అందకపోవటం వలన అవసరాలకు డబ్బులు అందక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాధి హామీ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జమండ్లమూడి భగత్ ఏపూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్ని రకాల క్లెయిమ్‌లు 2,995

విశాలాంధ్ర-నరసరావుపేట: ఓటర్ల జాబితా సవరణలో భాగంగా జిల్లాలో జనవరి-6 నుండి ఏప్రిల్ మూడోతేదీ నాటికి అన్ని రకాల ఫారాల క్లైములు 2,995 ఉన్నాయని, అందులో నూతన ఓటర్లు 296, తొలగింపులు 2280, మార్పులుకు సంబంధించి 416 లు గా ఉన్నాయని కలెక్టర్.పి.అరుణ్ బాబు తెలిపారు.

సాగర్ 3వ జోన్‌కు నీటి విడుదల పెంచాలి

విశాలాంధ్ర-గన్నవరం : నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు తెలంగాణ ప్రభుత్వం సాగర్ జలాలను పూర్తి స్థాయిలో విడుదల చేసిన నేపథ్య ంలో ఈరోజు ఉదయం రెడ్డిగూడెం మండలం, మద్దులపర్వ లోని 5.961 కి.మీ. రెగ్యులేటర్ దగ్గర విడుదలవు తున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్, సాగునీటి వినియోగదాల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తదితరులు డిస్ట్రి బ్యూటరీ కమిటీ ఛైర్మన్ లతో, స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ సమయంలో ఈ రెగ్యులేటర్ నుండి నూజివీడు బ్రాంచి కాలువకు 500 క్యూసెక్కులు, మైలవరం బ్రాంచి కాలువకు 650 క్యూసెక్కులు నీటిని విడుదల చేయ టం గమనించారు. ఈ సందర్భంగా ఈరోజు సాయంత్రం బాపులపాడు మండలం రంగన్న గూడెం లోని సాగునీటి సంఘాల సమాఖ్య క్యాంప్ కార్యాల యం నుండి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బోర్డర్‌కు ఈరోజు 1635 క్యూసెక్కులు విడుదల చేసిందని, అక్కడినుండి 117 కి.మీ. దగ్గర 1190 క్యూసెక్కులు డిశ్చార్జి రాగా దిగువకు విడుదల చేస్తున్నామని, ఇంకా మైలవరం బ్రాంచి కాలువ పరిధిలో చివరి ప్రాంతమైన మూలపాడు, ఇబ్రహీంపట్నం, చెవుటూరు మేజర్లకు ఇంకా సాగునీరు అందక తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని పైన వున్న తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో సాగర్ నీటి విడుదల పరిమితిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లు కొల్లి శ్రీనివాసరెడ్డి (రెడ్డిగూడెం), పామర్తి శ్రీనివాసరావు (నున్న), ఏలూరు జిల్లాకు చెందిన డి.సి. ఛైర్మన్ రాపర్ల బాలకృష్ణ (ముసునూరు), కృష్ణాజిల్లాకు చెందిన డి.సి. చైర్మన్ దేవినేని సత్యనారాయణ (మడిచర్ల), ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎ.లోకేశ్వరి, వి.జయరాజు, కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 9న జగ్గయ్యపేటలో చత్రపతి శివాజి విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ విష్కరణ జూన్ 9న నిర్వహిస్తున్నట్లు హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళ రావు తెలిపారు. గురువారం తెనాలి పట్టణంలోని కాటూరి శిల్పకళ పరిశ్రమలో గుర్రంపై విజయకేతనం కత్తి ఎత్తి చూపిస్తున్న చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఎంపిక చేసారు. ఈ సందర్భంగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ కోర్ కమిటీ ప్రతినిధులు పిన్నం వెంగళరావు, పబ్బతి నరేంద్ర, నోముల రఘు సంక భాస్కర్, అల్లి రవిచంద్, జగ్ తాప్ విష్ణువర్ధన్, లు శివాజీ మహారాజ్ విగ్ర హాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో రూపొందించాలని కోరారు. విగ్రహ నిర్మాణానికి అడ్వాన్స్ చెల్లించి విగ్రహ నిర్మాణ పనులు మొదలు పెట్టాలని కోరారు.

అన్న ప్రసాదం వితరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వారి అధ్వర్యంలో స్థానిక స్టీల్ కోట్ల సెంటర్ నందు ఏర్పాటు చేసిన 100రోజుల చలివేంద్రములో కీ.శే. అత్తులూరి వెంకట అప్పారావు మనవడు అత్తులూరి వెంకట విశ్వనాథ్ కావ్యల కుమారుడైన వెంకట మెరీక్షిత్ పుట్టినరోజు సంద ర్భంగా గురువారం మధ్యాహ్నం 12గంటలకు అన్నప్ర సాదం వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరినరసింహారావు, జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు యన్నాకుల రాంబాబు, పెను గొండ రామ కృష్ణ కంభంపాటి రవికుమార్, ఏపిఐవిపి జగ్గయ్యపేట నియోజకవర్గం అధ్య క్షులు కాకరపర్తి వెంకట రమేష్, వాసవి క్లబ్ ప్రతినిధులు కర్లపాటి వెంకట ేశ్వర్లు (కొండ), రాయపూడి శ్రీకాంత్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వాసవి సేవా సమితి కమిటీల సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్మశానవాటిక అభివృద్ధికి గౌడ వారి శ్రీరామాలయం గౌడ సంఘం తరపున సంఘ పెద్దలు లక్ష రూపాయల విరాళం అందించారు. స్వచ్ఛ చల్లపల్లి సారథి డిఆర్కె.ప్రసాద్‌ను కలిసి విరాళం మొత్తాన్ని అంద చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వేముల అర్జునరావు, వేముల శేషగిరిరావు, ఉప్పాల ఏడుకొండలు, జన్ను సాంబయ్య, మార్గాని వెంకటేశ్వర్ రావు, వేముల వెంకట శివలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డిఆర్కె మాట్లాడుతూ, చల్లపల్లి గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పట్ల సంతోషం వ్యక్తంచేస్తూ స్మశానవాటిక అభివృద్ధికి సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని హంగులతో అమరావతి

విశాలాంధ్ర-ఉయ్యూరు : రాష్ట్ర రాజధాని సకలహంగు లతో తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఓటమి ప్రభుత్వం పని చేస్తు న్నదని నూతన శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు అన్నారు. ఎమ్మెల్సీ గా పదవి బాధ్యతలు స్వీకరించి మచిలీ పట్నం వెళ్తున్న ఆయనకు స్థానిక పార్టీ శ్రేణులు గురువారం ఘనస్వాగతం పలికాయి. బైపాస్ రోడ్ లో జియో పెట్రోల్ బంక్ ప్రాంగణంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలు, వైద్యశాలలు, పరిశ్రమలు అందమైన కట్టడాలతో అమరావతి రాజధాని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తున్నదని, ఇప్పటికే రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.40వేల కోట్లు అందించిందని, హైదరాబాదును కలిపే రైల్వే లైన్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ బాబు, జిల్లా పార్టీ నాయకులు చిందా వెంకటేశ్వరరాజు, డాక్టర్ దివి చిన్నయ, పొనుగుమాటి నాగమల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షు రాలు పొనుగు మాటి జోష్న కొండవీటి రాజు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

విశాలాంధ్ర-గుడివాడ : మైనార్టీల సంక్షేమానికి కూట మి ప్రభుత్వం ప్రాధా న్యత ఇస్తుందని, ఆ దిశగా ఎమ్మెల్యే రాము సూచనలతో గుడివాడ లో మైనారిటీ సోదరుల సంక్షేమానికి జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేస్తామని కృష్ణాజిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని అన్నారు. గురువారం కృష్ణాజిల్లా మైనార్టీ సం క్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని, టిడిపి నాయకుడు వెనిగండ్ల రామకృష్ణ (నాని), గుడివాడ మైనార్టీ పెద్దలతో కలిసి ఓల్డ్ బైపాస్ రోడ్డులోని అంజుమన్ భవన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ సతీష్‌చంద్ర, ఏ.ఈలు రాజేష్, శివాజీ, టిడిపి నాయకులు షేక్ సర్వార్, షేక్ జానీషరీఫ్, షేక్ ఇబ్రహీం, సయ్యద్ మున్వర్, సయ్యద్ జబీన్, మహమ్మద్ రఫీ, రహీం, రబ్బాని, పట్టపుచిన్న, పాల్గొన్నారు.

బీసీ రుణాల ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - చల్లపల్లి : బీసీ వార్షిక ప్రణాళికలో భాగంగా బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించారు. పది గ్రామాల దరఖాస్తుదారులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించగా, గురువారం చల్లపల్లి గ్రామానికి చెందిన దరఖాస్తుదారులకు ఎంపీడీవో ఏవి.రమణ బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరిపారు. చల్లపల్లి మండలంలో మొత్తం 517 మంది దరఖాస్తులు సమర్పించగా, 386 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూల అనంతరం బ్యాంకు మేనేజర్లతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు అందించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు.

క్రాంప్టన్ నుంచి ఆరా, అవాన్సర్ & జెడి ఎయిర్ కూలర్స్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రి కల్స్ లిమిటెడ్, ఎయిర్ కూలర్ శ్రేణిని-ఆరా, అవాన్సర్, జెడి శ్రేణిని మార్కెట్లోకి ప్రవేశపెట్టినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.ఫ్యాన్లు రెసి డెన్షియల్ పంపుల విభాగంలో నెం.1 బ్రాండ్‌గా తన నైపుణ్యాన్ని మరింత పెంచుకుంటూ వినియోగదారుల ప్రధాన సమస్యలను పరిష్కరించడం కొనసా గిస్తోందన్నారు. ఇవిశక్తివంతమైన శీతలీకరణ, మెరుగైన పోర్టబిలిటీ రోజువారీ సౌలభ్యాన్ని అందించేందుకు రూపొందించబడ్డాయన్నారు. రాత్రి సమయంలో ప్రశాంతమైన నిద్రకైనా, ఇంటి పనుల సమయంలో చల్లగా ఉండటానికైనా, మీ అవసరానికి తగినచోట సౌకర్యాన్ని అందించేందుకు క్రాంప్టన్ ఎయిర్ కూలర్లు మిమ్మల్ని అనుకూలంగా ఉంచేందుకు రూపొందిం చబడ్డాయన్నారు. కొత్తగా ప్రారంభించిన శ్రేణి వివిధ అవసరాలకు అనుగుణంగా శీతలీకరణ పరిష్కారా లను అందిస్తుందన్నారు. ఈ శ్రేణిలో సమర్థ వంతమైన ఫ్యాన్ బ్లేడ్ ఉండటం వల్ల బలమైన గాలి ప్రవాహాన్ని అందిస్తుందన్నారు. స్థిరమైన శీతలీకరణను నిర్ధారిస్తుందన్నారు. అధిక సాంద్రత గల తేనెగూడు ప్యాడ్లు శాశ్వతంగా విశ్వసనీయమైన సమర్థవంతమైన శీతలీకర ణను అందిస్తాయన్నారు. ఈ శ్రేణి మీ ఇంటిని చల్లగా, హాయిగా ఉంచడానికి సరైన పరిష్కారమన్నారు.

కాలిఫోర్నియా బాదంపప్పులతో ఆరోగ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ నెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్స వాన్ని జరుపుకుంటున్న వేళ, మంచి ఆరోగ్యం అంటే ఎక్కువ కాలం జీవిం చడం మాత్రమే కాదు. ఆరోగ్యకర మైన, మెరుగైన జీవితాన్ని గడపడం గురి ంచి అని మనకు గుర్తు చేస్తుంది. సమతుల్య ఆహారం మొత్తం ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి పోషకాహారం అత్యంత ముఖ్యమైన అంశా లలో ఒకటి. బాదంపప్పు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ భోజనంలో చేర్చడం అతి సులభమైనప్పటికీ, ప్రభావవంతమైన మార్గం. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బాదంపప్పు అయిన కాలిఫోర్నియా బాదంపప్పులు ప్రొటీన్, డైటరీఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, జింక్, విటమిన్-ఈ వంటి 15 ముఖ్యమైన పోషకాల సహజ వనరు, ఇవి ఆరోగ్యకరమైన జీవనశైలికి తెలివైన జోడింపుగా ఉంటాయని న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలాకృష్ణ స్వామి పేర్కొన్నారు.

పాదాచారులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గన్నవరం : మాన వత స్వచ్ఛంద సేవా సంస్థ, గన్న వరం వారిచే వీఎస్ సెంటర్ నందు గురువారం పాదచారుల దాహార్తి తీర్చుటకు మజ్జిగ విత రణ కార్యక్రమం నిర్వహించడమై నది. మజ్జిగ వితరణ దాతలు మదుపల్లి విజయ్ కుమార్ జ్ఞాపకార్థం వారి కుమార్తె స్వాతి, అల్లుడు ఆలపాటి చంద్ర శేఖర్ (చెన్నై) కార్యక్రమంలో అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణ మూర్తి, కార్యదర్శి కర్రా వరప్రసాద్, వీసం ప్రసాదరావు, మోటమర్రి శేఖర్ మరియు వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్మార్ట్ థింగ్స్ శక్తితో 'కస్టమైజ్డ్ కూలింగ్'ను పరిచయం చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ వినియోగ దారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ తాజా ఆవిష్కరణ 'కస్టమైజ్డ్ కూలింగ్' తో ఇంటి చల్లదనాన్ని పునర్నిర్వచిస్తోంది. ఈ తరహా మొట్ట మొదటి ఫీచర్, సామ్‌సంగ్ స్మార్ట్ ఎయిర్ కండిషనర్లను వర్క్‌విత్ స్మార్ట్ థింగ్స్ సర్టిఫైడ్ ఫ్యాన్లు, స్విచ్‌లతో సమకాలీకరిస్తుంది. మెరుగైన విద్యుత్ పొదుపుతో నిరంతరాయ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ థింగ్స్ అనుభవంతో, వినియోగదారులు ఇంటి చల్లదనాన్ని అనుభవించే విధానాన్ని సామ్‌సంగ్ మారుస్తోంది. ఇది సౌకర్యవంతమైన నిద్రను నిర్ధారిం చడం లేదా పగటిపూట సులభంగా స్మార్ట్ సౌకర్యాన్ని అందించడం అయినా ఏసి, ఫ్యాన్ సెట్టింగ్‌ల మధ్య టగ్-ఆఫ్ వార్ చివరకు ముగుస్తుంది.

జాతీయ రహదారి జలమయం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరంలో గురు వారం కురిసిన వర్షానికి జలమయమైన జాతీయ రహదారి.పూర్తి స్థాయిలో జాతీయ రహదారిపై నీరు చేరడంతో వాహనదారుల ఇక్కట్లుహైవే డ్రైన్ పూడిక తీయకపోవడం వలనే ప్రతిసారి ఈ ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తుల ఆవేదన.అటు హైవే అధికారులు కానీ ఇది పంచాయతీ అధికారులు కానీ దీనిపై దృష్టి పెట్టడం లేదంటూ ఆగ్ర హం. కొద్దిపాటి వర్షం కురిసిన నీరు నిలబడటంతో ప్రతిసారి ఇబ్బందులు తప్పడం లేదు. స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టి చూపాలని గ్రామస్తుల కోరిక.

సూపర్ బ్యాటరీతో ఐక్యూ జెడ్10 ఏప్రిల్ 11న లాంచ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్10 సిరీస్‌ను 2025 ఏప్రిల్ 11న భారత్‌లో లాంచ్ చేయనుంది. ప్రధానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులను లక్ష్యంగా చేసుకున్న ఐక్యూ జెడ్10 భారతదేశపు మొట్టమొదటి, అతిపెద్ద 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీతో స్మార్ట్‌ఫోన్ ఎవర్1. ఇది భారీ వాడకంతో కూడా రెండు రోజులకు పైగా సులభంగా ఉంటుంది. ఇది 0.789 సెంటీమీటర్ల మందంతో భారత దేశపు స్లిమ్ 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్‌ఫోన్2, ఇది యువ మెగా టాస్కర్లకు సరైన ఎంపికగా నిలుస్తుంది. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 ప్రాసెసర్‌పై పనిచేసే ఐక్యూ జెడ్10 8.2ఎల్%+% కంటే ఎక్కువ ఆకట్టుకునే ఎంటియు బెంచ్ మార్క్ స్కోర్‌తో నిలుస్తుంది. స్మార్ట్‌ఫోన్3లో 5000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్ నెస్‌తో ప్రకాశవంతమైన క్వాడ్ కర్వ్డ్ అమోఎల్ఈడీ డిస్ ప్లే ను కలిగి ఉంది. ఐక్యూ జెడ్ 10లో 90 వాట్ల ఫ్లాష్ ఛార్జ్ కూడా ఉంది. ఐక్యూ జెడ్10 ప్రీమియం సౌందర్య డిజైన్‌ను కలిగి ఉంది. ఇది స్టైలిష్ ఫ్రేమ్, విజువల్‌గా సిమెట్రిక్ ఫ్రంట్, బ్యాక్ డ్యూయల్ కర్వ్‌లను కలిగి ఉంది. విలాసవంతమైన స్టెల్లార్ బ్లాక్ అత్యాధునిక గ్లేసియర్ సిల్వర్ అనే రెండు ఆకర్షణీయమైన కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉండనుంది.

7 నుంచి హనుమాన్ చాలీసా సమనోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : కృష్ణానది తీరాన గల బబ్బూరి గ్రౌండ్స్‌లో శ్రీ వైష్ణవ మహాదేవ క్షేత్ర సేవ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా శ్రీవారి వైభోత్సవ సహిత హనుమాన్ చాలీసా సమనోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం సంఘం కార్యదర్శి దూపుగుంట్ల శ్రీనివా సరావు, మాజేటి వెంకట దుర్గాప్రసాద్, తాడికొండ శ్రీనివాసరావు మాట్లా డుతూ పెనుమాక గ్రామంలో కలలో శ్రీ వైష్ణవ మహాదేవ క్షేత్రంలో 365 రోజుల పాటు 365 రోజులపాటు అఖండ శ్రీ హనుమాన్ పారాయణ కార్య క్రమం నిర్వహించమన్నారు. ముగింపు కార్యక్ర మానికి సంకేతంగా బాబూరి గ్రౌండ్స్‌లో ఈ నెల 7 నుండి 13 వ తేదీ వరకు 50 వేల మంది భక్తులతో హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేశ మన్నారు. శ్రీవారి నమూనా ఆలయాన్ని రూపొందించి తిరుమల తరహా లో ఉదయాస్తమాన సేవలు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ఈ ఉత్సవాలలో భాగంగా 4వ తేదీ సాయ ంత్రం వందలాది మంది భక్తులతో శోభాయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటల నుండి 8 గంటల వరకు ప్రఖ్యాత గాయకులు ఎం.ఎస్ రామా రావు మనువడు ఎం.ఎస్ శ్రీనివాస్ సుందరకాండ హనుమాన్ చాలీసా పారాయణం చేస్తామన్నారు. ఈనెల 13వ తేదీన ముగింపు సందర్భ ంగా నిర్వహించే ముగింపు కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొనాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు ఆలపాటి సుందరరావు, శ్రీమన్నారాయణ, ఏ.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హరి రామబ్రహ్మం మృతదేహానికి నివాళులు

విశాలాంధ్ర-అవనిగడ్డ: విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి హరి రామబ్రహ్మం మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే, అవనిగడ్డ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సింహాద్రి రమేష్ బాబు నివాళులు అర్పించారు. హరి రామబ్రహ్మం గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ బాబు గురువారం ఉదయం అవనిగడ్డ ఐదవ వార్డులోని హరి రామబ్రహ్మం గృహంలో మృతదేహానికి నివాళులు అర్పించారు. హరి రామబ్రహ్మం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివిసీమలో పలు మండలాలలో మండల విద్యాశాఖ అధికారిగా హరి రామబ్రహ్మం చేసిన సేవలను ఈ సందర్భంగా రమేష్ బాబు గుర్తుచేసుకున్నారు. దివిసీమ ప్రజలకు హరి రామబ్రహ్మం గుర్తుంటారన్నారు. లెక్కల ఉపాధ్యాయునిగా హరి రామబ్రహ్మం తన వద్ద విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా రమేష్ బాబు పేర్కొన్నారు.

ఎంఎస్ఆర్‌లో ప్రారంభమైన సీబీయస్ఈ తరగతులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ కొత్తపేటలోని యంఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నూతనంగా సీబీయస్ఈ తరగతులు ప్రారంభిందం ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్ కమిటీకి గర్వకారణమని కమిటీ అధ్యక్షులు టి.శేషయ్య అన్నారు. గురువారం సీబీఎస్ తరగతు లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎం ఎస్ ఆర్ పాఠశాల విద్యా సేవలో తరిస్తూ ఇప్పుడు ప్రభుత్వ అనుమతితో సిబీఎస్‌లోకి అడుగు పెట్టడం నగర ప్రజలకు ఆనందాన్నిచ్చే విషయమన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించి విద్యా బోధన సాగిస్తున్న ఎంఎస్ఆర్ ప్రత్యేక స్థానం ఉందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఎం.ఎస్.ఆర్ పాఠశాల అధ్యక్షులు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్ది సుబ్బారావు, జి రామారావు మాట్లాడుతూ 1901వ సంవత్సరంలో స్టేట్ సిలబస్‌తో ఎమ్మెస్సార్ పాఠశాల ప్రస్థానం ప్రారంభమైందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ తో పాటు ఐదు ప్రత్యేక లాబ్‌ల ద్వారా శిక్షణా బోధన సాగిస్తున్నట్లు తెలిపారు. శారీరిక, మానసికోల్లాసం కోసం నిర్వహిస్తున్న యోగ, వాలీబాల్, రగ్ బి క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతిభ ఉన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి శ్యామల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి వి హిందూ హై స్కూల్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబా విజయ్ కుమార్, కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాసు, పి ఎస్ సి ఎం ఆర్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ సిహెచ్ అమరసుధీర్, చిట్టూరి హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ మణికంఠ, కె ఎల్ వి మోహనరావు, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి నారాయణరావు, ఎం ఎస్ ఆర్ పాఠశాల వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ పి శైలజ, కోశాధికారి జే నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత వ్యాపార ప్రగతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పెగా వంటి అధు నాతన అప్లికేషన్లను వినియోగించుకోవటం ద్వారా వాణిజ్య రంగంలో ఉన్నతమైన ప్రగతి సాధించ వచ్చని ప్రముఖ సాఫ్ట్వేర్ నిపుణుడు జి.పవన్ కల్యాణ్ అన్నారు. 'పెగా' సాఫ్ట్‌వేర్ వినియోగంపై కెబిఎన్ కళాశాల కంప్యూటర్ విభాగం ఆధ్వర్యాన రెండు రోజుల కార్యశాల గురువారం ప్రారంభమైంది. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పెగా వంటి అప్లికేషన్లు స్వయంచాలకంగా పనిచేస్తా యని, వివిధ అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి తగిన ప్లాట్ ఫారమ్ లను కూడా ఇది అందిస్తుందని తెలిపారు. వ్యాపార అవసరాలతో పాటు వినియోగదాలు అభిరుచులు, అవసరాలను అనుగుణంగా ఫ్రేమ్ వర్క్ తయారుచేస్తుందన్నారు. బిజినెస్ ప్రాసెస్‌లను ఆటోమేట్ చేయడం ద్వారా వ్యాపార సంస్థల కార్యాచరణను మెరుగుపరుస్తుందన్నారు. అనంతరం సాఫ్ట్ వేర్ వినియోగంపై విద్యార్థులకు వివిధ నమూనాల ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూఅధునాతన సాంకేతికత వినియోగం పై విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఈ బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు 276 మంది హాజరు

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో బీసీ కార్పొరేషన్, ఈ బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు గురువారం 276 హాజరైనట్లు ఎంపీడీవో డి సుబ్బారావు తెలి పారు. ఘంటసాల మండలంలో 361 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేశారన్నారు. బీసీ కార్పొరేషన్కు 216 మంది, ఈబీసీ కార్పొరేషన్ కు 19 మంది, కాపు కార్పొరేషన్ కు 125 మంది ఆన్లైన్లో దరఖాస్తులు చేశారని, వాటిని ఎస్బిఐ, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ తదితర బ్యాంకుల మేనేజర్లు లబ్ధిదారుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేశారన్నారు. యుపిపోఆర్డి కే వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేసవిలో మజ్జిగ ఏర్పాటు

విశాలాంధ్ర-గుడివాడ : చనిపోయిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రజలకు బాటసారులకు ఉపయోగపడే మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ అన్నారు. గురువారం స్థానిక బంటుమిల్లిరోడ్డులోని భీమేశ్వరస్వామి దేవస్థానం ఎదురుగా శ్రీగాయత్రి కేటరింగ్ వద్ద చక్కా వెంకటేశ్వరరావు, స్వరాజ్యంల జ్ఞాపకార్థం వారి కుమారుడు చక్కా పాపరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ ప్రారంభించారు.

భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన

కమలాపురం రైతులకు శాస్త్రవేత్త సూచనలు

విశాలాంధ్ర-పెదన : ఆచార్య ఎన్.జి. రంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో డా. ఎం. వెంకట లక్ష్మి (సర్వేపోషణ విభాగం) నేతృత్వంలో కమల పురం పంచాయితీ ఉప్పలకలవ గుంట గ్రామంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల ప్రాముఖ్యతపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. మట్టి నమూనాలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరీక్షిం చుకోవడం వల్ల నేలలోని సూక్ష్మ, ప్రధాన పోష కాలు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే, ఉదజని సూచిక, ఎమా సూచిక, సేంద్రియ కార్బన్ స్థాయిలను గుర్తించి, అవసర మైన ఎరువులను సమతు ల్యంగా వినియోగించు కునే అవకాశ ముందని వివరించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడ కాన్ని సమతుల్యం చేసుకోవడం వల్ల నేల కాలు ష్యాన్ని తగ్గించ డంతో పాటు, ఖర్చులను తగ్గించుకోవచ్చని ఆమె తెలిపారు. భూసార పరీక్షలు కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రయోగశా లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకు రాలు శ్రీమతి రాము పద్మావతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విజయవాడలో మొట్టమొదటి తాజ్‌మహల్ టీ 'చాయ్ బన్సూరి'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ గురువారం భవానీపురంలోని పున్నమిఘాట్‌లో ప్రత్యేకంగా రూపొందించిన బ్రూక్ బాండ్ తాజ్ మహల్ 'చాయ్-బన్సూరి'ని ఆవిష్కరించింది. హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఫుడ్స్ అండ్ రిఫ్రెష్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివ కృష్ణమూర్తి మాట్లాడుతూ తాజ్ మహల్ టీ అత్యుత్తమ టీ. గొప్ప తాజ్ మహల్ చాయ్ బన్సూరి ఒక అద్భుతమైన మార్గం. గతేడాది కేన్స్ లయన్ అవార్డు గెలుచుకున్న, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన తాజ్ మేఫ్ సంతూర్‌కు విలువైన కొనసాగింపుగా, ఇది ప్రజలను 'వా తాజ్' అని పిలుస్తుందని నేను ఆశిస్తున్నాను" అని ధీమా వ్యక్తం చేశారు. వినియోగదారులు, ఫ్రిట్జ్, జయేష్ నేతృత్వంలోని సమర్థవంతమైన బృందంతోనే ఇదంతా సాధ్యం అయిందన్నారు. రజనీష్ బోలియా మా మేక్-ఇట్-హాపెన్ మ్యాన్ కాబట్టి అతను తప్పనిసరి. "ఈ పని మిమ్మల్ని ప్రతిరోజూ లేచి పనికి వచ్చేలా చేస్తుంది" అని ఓగిల్వీ ఇండియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్లు హర్షద్ రాజాధ్యక్ష మరియు కైనాజ్ కర్మాకర్ వ్యాఖ్యానించారు.

కొత్త పెన్షన్ పాత పెన్షన్ తీసుకు రావడం దారుణం

– కేంద్ర పెన్షనర్ల సంఘాలు నిరసన

విశాలాంధ్ర-గుడివాడ : కేంద్ర ప్రభుత్వం రిటైర్ అయిన వారిని రెండు భాగాలుగా విభజించడం వల్ల పదవి విరమణ పొందిన వారికి తీవ్ర నష్టం జరుగుతుందని ఇలాంటి పద్ధతులను వెంటనే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర పెన్షనర్ల జెఏసి నాయకులు అన్నారు. గురువారం స్థానిక టెలిఫోన్ ఎక్స్చేంజ్ కార్యాలయం వద్ద పెన్షనర్ల సంఘాల అధ్వర్యంలో నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యూఏ గుడివాడ బ్రాంచ్, రాష్ట్ర పెన్షన్ అసోసియేషన్, బ్యాంకర్స్, ఎల్ఐసి, పోస్టల్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

జనాభా పెరుగుదల, తగ్గుదల ఒక ఛారిత్రాత్మకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పీవీ రమేష్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జనాభా పెరుగుదల, తగ్గుదల అనేది ఒక ఛారిత్రాత్మకమైన విషయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పీవీ రమేష్ అన్నారు. సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరగకుండా నిరక్షరాస్యత, పేదరికం, నిరుద్యోగం, అధికంగా ఉన్న పరిస్థితులలో మరింత మంది పిల్లలను కనమని ప్రోత్సహించడం సబబు కాదని హితవుపలికారు. స్థానిక రామన్నపేటలో ఉన్న జనచైతన్య వేదిక సమావేశ మందిరంలో 'అధిక జనాభా వరమా? భారమా? అనే అంశంపై చర్చా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ చర్చా గోష్ఠికి డాక్టర్ పీవీ రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రపంచంలో 2000 సంవత్సరాల క్రితం 20 కోట్ల జనాభా ఉంటే నేడు 823 కోట్లకు చేరిందని, 2058 నాటికి 1000 కోట్లకు చేరుతుందన్నారు. పారిశ్రామిక విప్లవం, విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు రావడం వలన మరణాల రేట్లు గణనీయంగా తగ్గుతూ జనాభా పెరుగుదలకు తోడ్పడిందని తెలిపారు. ప్రపంచ భూభాగంలో 2.4 శాతం భూభాగం మాత్రమే కలిగి ఉన్న భారతదేశం ప్రపంచ జనాభాలో 18 శాతం జనాభాతో ప్రపంచంలో అగ్ర భాగాన ఉందని, శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. సగటు జీవిత కాలం 1951లో 36 సంవత్సరాలు ఉండగా..నేడు 73 సంవత్సరాలకు పెరిగిందని చెప్పారు. స్త్రీల సంతానోత్పత్తి 1951లో 6శాతం ఉండగా..అది నేడు 2కు తగ్గిపోయిందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత అధికంగా ఉన్న ప్రాంతాలలో కుల, మతాలకు అతీతంగా జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉంటుందని, అభివృద్ధి చెందిన ప్రాంతాలలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉందని పేర్కొన్నారు. బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో నేటికీ జనాభా పెరుగుదల రేటు 2.5 శాతంగా ఉండగా..దక్షిణాది రాష్ట్రాలలో ఒక శాతం లోపుగానే ఉందని, జపాన్, దక్షిణ కొరియా, ఫిన్ ల్యాండ్, చైనా లాంటి దేశాలలో జనాభా పెరుగుదలకు ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తునా జనాభా పెరుగుదలలో పెద్దగా మార్పు లేకపోవడం గుర్తించాలన్నారు. 147 కోట్ల జనాభాతో ప్రపంచంలో అగ్ర భాగాన ఉన్న ఇండియాలో మరింత మంది పిల్లలను కనమని రాజకీయ నాయకులు పిలుపునివ్వడం సరైంది కాదని హితవు పలికారు. అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం ఆకలి సూచికలో 105వ స్థానం, ఆనంద సూచికలో 118వ స్థానం, మానవ వనరుల అభివృద్ధి సూచికలో 134వ స్థానం, తలసరి ఆదాయ సూచికలో 126వ స్థానంలో ఉంటున్న నేటి పరిస్థితులలో అధికంగా పిల్లలను కనమని ఎలా చెబుతారని ప్రశ్నించారు. జనాభాను పెంచితే అత్యధిక సమస్యలను ఎదుర్కొంటామని, కేవలం 2900 డాలర్ల తలసరి ఆదాయం మాత్రమే ఉన్న ఇండియాలో జనాభా నియంత్రణ అవసరమన్నారు. నేడు ఇండియాలో ఏడాదికి కోటి 40 లక్షలు జనాభా పెరుగుతున్నారని, ప్రపంచంలో దాదాపు 120 దేశాలలో జనాభా ఒక్కొక్క దేశంలో కోటి నలభై లక్షల లోపే జనాభా కలిగి ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు నివారించిన తర్వాతనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికంగా పిల్లలను కనమని కోరాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జనాభా పెరుగుదలను గూర్చి ఆలోచించడం మాని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ఉపాధి కల్పన, నైపుణ్యాల అభివృద్ధి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పాదకత పెంపుదల కోసం కృషి చేయాలని హితవు పలికారు. దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అతి తక్కువ తలసరి ఆదాయంతో, అతి తక్కువ పట్టణ జనాభాతో ఉందని, నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలని, 90 వేల కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు రూపకల్పనకు స్వస్తి పలకాలన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని కోరారు. అత్యున్నత విద్య, వైద్య సదుపాయాలను కల్పించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ప్రముఖ ఆర్థికవేత్త డీఏఆర్ సుబ్రహ్మణ్యం, ఏవీ పటేల్, మేకల రవీంద్రబాబు, టి.ధనుంజయ రెడ్డి, అవధానుల హరి, కొరివి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసమగ్ర డీలిమిటేషన్ ప్రక్రియ సమాఖ్య వ్యవస్థకు హానికరం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 2026లో జనగణన జరిపి పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన చేపట్టినప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదముందని శాసనమండలి మాజీ సభ్యులు లక్ష్మణరావు అన్నారు. 'డీ లిమిటేషన్-సవాళ్లు' అనే అంశంపై స్థానిక గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం స్టడీ సర్కిల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మధ్యతరగతి ఫోరమ్ కన్వీనర్ వి.వి. కె.సురేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా హాజరైన లక్ష్మణరావు ప్రసంగిస్తూ గతంలో ఇందిరాగాంధీ, వాజ్ పేయిలు ప్రధానమంత్రులుగా ఉన్న సమయంలో రాజ్యాంగ సవరణల ద్వారా రెండు సార్లు డీలిమిటేషన్ ప్రక్రియను 25 సంవత్సరాల పాటు రెండు సార్లు వాయిదా వేశారని అన్నారు. జాతీయ జనాభా పాలసీని 1976 లో ప్రకటించిన తర్వాత దక్షిణాది రాష్ట్రాలు దాన్ని చిత్తశుద్ధితో అమలు చేశాయని, జనాభా నియంత్రణ విషయంలో ముందు చూపుతో వ్యవహరించాయని అన్నారు. అందుకు దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ స్థానాల విషయంలో నష్టం వాటిల్లకూడదని అన్నారు. మన రాష్ట్రంలోని అధికార కూటమి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు కూడా జరపాలని అన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ లోక్ సభ సీట్ల పెంపుదలను ఏకపక్షంగా జరిపితే రాజ్యాంగ మౌలిక సూత్రమైన సమాఖ్య స్ఫూర్తికి విఘాత మేర్పడుతుందని అన్నారు. అత్యంత తీవ్రమైన ఈ అంశంపై దేశ వ్యాప్తంగా సవివరమైన చర్చలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు ప్రమాదంలో పడటం ఆందోళనకరమన్నారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' పేరుతో ఇప్పటికే బిజెపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. సీట్ల పెంపుదల వల్ల ఏ ఒక్క రాష్ట్రం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థలు, సంఘాల తరపున విశ్రాంత ఇంజనీర్ జి. వెంకట్రావు, ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, అవధానులహరి పాల్గొన్నారు.

డంపింగ్ కుప్పలు కనిపిస్తే శానిటేషన్ కార్యదర్శి, ఇన్‌స్పెక్టర్‌లదే బాధ్యత: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మెరుగైన పారిశుధ్యం కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన అదనపు కార్మికులు, వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నుంచి నగరంలో ఎక్కడైనా డంపింగ్ కుప్పలు లేదా డెబ్రిస్ ఉంటే సంబందిత శానిటేషన్ కార్యదర్శి, ఇన్‌స్పెక్టర్‌లే భాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. జీఎంసీ ప్రధాన కార్యాలయంలో అదనపు కార్మికుల హాజరు, రాజాగారి తోట, కొత్తపేట, కాకుమానువారితోట తదితర ప్రాంతాల్లో గురువారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో సమస్యాత్మక ప్రాంతాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను అదనపు కార్మికులు, వాహనాలను వినియోగించుకొని చేపట్టాలన్నారు. బిన్లు, పుష్ కాట్స్ ఇప్పటికే డివిజన్ల అవసరాల మేర అందించామని, ఇంకా ఎక్కడైనా కావాల్సి ఉంటే వెహికిల్ షెడ్ నుంచి తెచ్చుకోవాలని సూచించారు. ప్రజారోగ్య కార్మికులు కొందరు ఇంకా పలు డివిజన్‌లలో సూపర్‌వైజర్ల పేరుతో పారిశుధ్య పనులు చేయకుండా ఉంటున్నారని, అటువంటి వారికి తక్షణం పారిశుధ్య విధులు కేటాయించాలని, లేకుంటే తమ పర్యటనల్లో గుర్తిస్తే ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యర్థాలను రోడ్లపై, కాల్వల్లో వేసే కమర్షియల్ సంస్థలపై భారీ అపరాధ రుసుం విధించాలని ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. పర్యటనలో బయాలజిస్ట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - దాచేపల్లి : ఈ నెల 6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. దాచేపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు మండల శాఖ పార్టీ అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శశికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీ సీనియరు నాయకుడు వల్లెపు కృపారావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో బలంగా ఉన్న పార్టీని మరింత బలోపేతం చేయాలని స్థానిక నాయకత్వాన్ని కోరారు. కూటమి శ్రేణులు ఆరే వెంకటేశ్వర్లు, మనోజ్ కుమార్, అంబటి మల్లి, పాములు కిషోర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

నవ్య కేర్ నెట్‌వర్క్ నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ (ఆంధ్రప్రదేశ్‌తో)తో ఒప్పందం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో నవ్య కేర్ నెట్‌వర్క్, నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ (ఆంధ్రప్రదేశ్ చాప్టర్)తో కలిసి క్యాన్సర్ రోగులకు చికిత్సా ప్రణాళికలను అందించడానికి భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమం జీఈ హెల్త్‌కేర్ ద్వారా గురువారం ప్రారంభించబడింది. టీఎంసీ ఎన్‌సీజీ నవ్య ద్వారా అమలు చేయబడుతోంది. దీని ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో క్లినికల్ సామర్థ్యాలను మెరుగుపరచడం, ఆధారిత చికిత్సా ప్రణాళికలు, వర్చువల్ మల్టీ డిసిప్లినరీ ట్యూమర్ బోర్డ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న క్యాన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకుని, పరిమిత సంరక్షణ సౌకర్యాలు, నిపుణుల కొరతను అధిగమించడానికి ఈ ప్రయత్నం ఉపయోగపడుతుంది. టీఎంసీ ఎన్‌సీజీ నవ్య సాంకేతిక పరిష్కారం నిపుణుల అందుబాటును పెంచడం ద్వారా క్యాన్సర్ సంరక్షణలో ఉన్న అంతరాలను తగ్గిస్తుంది. గుంటూరులోని జీజీహెచ్‌లో టీఎంసీ ఎన్‌సిజి నవ్య క్లినికల్ వనరులను ఏర్పాటు చేస్తుంది. రోగుల నివేదికలను విశ్లేషిస్తుంది. చికిత్స చేస్తున్న వైద్యులకు తక్షణమే సిఫార్సులు అందిస్తుంది. ఇది మెరుగైన ఫలితాలను అందించడానికి..రోగుల ఆందోళనను తగ్గించడానికి సహాయపడుతుంది. మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి. కృష్ణబాబుచే వర్చువల్‌గా ఈ ప్రాజెక్టు ప్రారంబించబడింది. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ అధ్యాపక బృందం హెచ్ఓడీలు, సిబ్బంది, నవ్య గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

హైందవ పరిరక్షణ కోసం పోరాటం చేసిన యోధుడు శివాజీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఛత్రపతి శివాజీ తన ప్రజల కోసం నిరంతరం కృషి చేశారని, సామ్రాజ్యాలను ఏర్పాటు చేసుకోవడంలో ఆయన పోరాట స్ఫూర్తి మరువలేనిదని పలువురు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక కార్యాలయంలో శివాజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివాజీ తన చతురమైన వ్యూహాలు, శౌర్యం, వీరత్వం,పరిపాలనా నైపుణ్యాలు గుర్తుండిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో బి.శ్రీను నాయక్, కౌన్సిలర్ కోట నాయక్,కంభంపాటి దానియేలు, బి.చిన్న నాయక్,కొండ్రముట్ల నాగేశ్వరరావు, పుట్టా వెంకట బుల్లోడు,ఇస్లావతు మంగ నాయక్ ,చెన్నకేశవుల రాంబాబు కె.నాగ రాజు, సి.హెచ్ హరిప్రసాద్,బి.వెంకటేష్ నాయక్,డి. గోపి నాయక్, కంచర్ల శ్రీనివాసరావు, బిరుదు లక్ష్మణ,తోపాటు పలువురు పాల్గొన్నారు.